# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జన శ్రేయస్సే మా ధ్యేయం



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 281, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం -11 - ఫిబ్రవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## నువు మళ్లీ గెలిస్తే రాజకీయాలు వదిలేస్తా: కేటీఆర్




- ఇక్కడ కురుక్షేత్ర యుద్ధం సాగుతోంది
- అల్లుడికి కట్నం కోసం లగచర్ల భూములు గుంజు కున్నాడు.
- కోస్గిలో జరిగిన బీఆర్ఎస్ 'రైతుదీక్ష'లో కేటీఆర్ మాట్లాడారు.

నారాయణపేటజిల్లా:ఏడాదిగా కొడంగల్‌లో దుర్యోధనుడి పాలన సాగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.సోమవారం(ఫిబ్రవరి10) కోస్గిలో

## మారుతున్న ప్రజల మూడ్ - చంద్రబాబు అనూహ్య నిర్ణయం..!!

### పబ్లిక్ మూడ్ ఎలా ఉందనే అంశం పై చంద్రబాబు ఫోకస్

- తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు పైన కసరత్తు జరుగుతోంది
- ప్రతీ మహిళకు నెలకు రూ 1500 హామీ అమలు పైన ఇంకా నిర్ణయం తీసుకోలేదు
- ఈ నెల 28న ప్రభుత్వం అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టనుంది
- మిగిలిన పథకాలు వచ్చే ఆర్థిక సంవత్సరంలో అమలుకు నిర్ణయించారు.




అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు ఆలోచనల్లో మార్పు కనిపిస్తోంది. సంక్షేమ పథకాల అమలు పైన ఒత్తిడి పెరుగుతోంది. ఇదే సమయంలో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి సహ కరించటం లేదు. ఇప్పటికే అప్పులు చేస్తున్నారు.

## జగన్ అసెంబ్లీ రూల్స్ తెలుసుకుంటే బాగుంటుంది




- ఫిబ్రవరి 24 నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు
- ఢిల్లీలో అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ ప్రెస్ మీట్
- 60 రోజులు అసెంబ్లీకి రాకపోతే జగన్ పై చర్యలు తీసుకునే అవకాశం ఉందన్న అయ్యన్న

## సీఐడీ విచారణకు డుమ్మా కొట్టిన రామ్ గోపాల్ వర్మ




- వర్మను వెంటాడుతున్న వరుస కేసులు
- తాజాగా 'కమ్మ రాజ్యంలో కడప రెడ్లు' సినిమాకు సంబంధించి కేసు
- విచారణకు హాజరుకావాల్సి ఉన్న ఆర్జీవీ

## ట్రంప్ బాటలో... అక్రమ వలసదారుల యూకే ఉక్కుపాదం




- అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్న ట్రంప్
- అక్రమ వలసలకు ముగింపు పలుకుతామన్న యూకే ప్రధాని
- యూకేలో చాలా మంది అక్రమంగా పనిచేస్తున్నారని వ్యాఖ్య

## ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాఫిక్ జామ్... 300 కి.మీ. మేర నిలిచిన వాహనాలు




- ప్రయాగ్ రాజ్ వెళ్లే హైవేపై మొత్తం నిలిచిపోయిన వాహనాలే!
- ముందుకు వెళ్లలేక, వెనక్కి రాలేక రోడ్డుపైనే నిలిచిన జనం
- సంగం రైల్వే స్టేషన్ మూసివేసిన అధికారులు

## కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు




- ప్రజాప్రతినిధుల కేసుల వేగవంతంపై దాఖలైన పిటిషన్‌లో నోటీసులు
- దోషులుగా తేలిన నేతలను ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధించాలని పిటిషన్
- క్రిమినల్ కేసులు ఉంటే ఉద్యోగంలో చేరేందుకు అనర్హులని పేర్కొన్న సుప్రీంకోర్టు
- ప్రజాప్రతినిధులుగా ఎలా అర్హులు అవుతారని ప్రశ్న

## సోనియా పేరుతో ఓట్లు అడిగితే ఏం లాభమో చెప్పిన సీఎం రేవంత్

- మేం అసెంబ్లీ ఎన్నికల్లో సోనియా గాంధీ పేరుతోనే ఓట్లు అడిగాం
- తన పేరుతో ఓట్లు అడిగితే జరిగే నష్టాన్ని భలేగా అభివర్ణించారు
- తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగిన వాతావరణం వేరు
- ఎన్నికల వేళలో.. తాము సోనియాగాంధీ పేరుతోనే ఓట్లు అడుగుతామని.. తన పేరుతో ఓట్లు అడిగితే జరిగే నష్టాన్ని భలేగా అభివర్ణించారు.
- రేవంత్ తెలివే తెలివి అన్న భావన కలిగేలా చేశారని చెప్పాలి




హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలే మాటలన్నట్లుగా ఆయన మాట్లాడతారు. జుట్టున్నమ్మ ఏ కొప్పు పెట్టిన బాగానే ఉంటుందన్నట్లుగా మాటలు బాగా చెప్పే సీఎం రేవంత్ తరచూ తన సత్తా చాటుతూ ఉంటారు. అవకాశం లభించిన ప్రతి సందర్భంలోనూ

## 'ప్రజాస్వామ్యంలోభౌతిక దాడులకు ఏ మాత్రం స్థానం లేదు'



- అర్చక వృత్తిలో ఉన్న వ్యక్తిపై జరిగిన ఈ అమానుష దాడి నిందనీయం, బాధాకరం, దురదృష్టకరం
- 'చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీ రంగ రాజన్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను

ఢిల్లీ: చిలుకూరు బాలాజీ ప్రధానార్చకుడు శ్రీ రంగరాజన్‌పై జరిగిన దాడిని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఖండించారు. 'చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీ రంగ రాజన్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను.

## ఢిల్లీలో కాంగ్రెస్ 70 స్థానాల్లో పోటీచేస్తే 67 చోట్ల డిపాజిట్ గల్లంతు!




- 1998 నుంచి పదిహేనేళ్ల పాటు ఢిల్లీని ఏలిన కాంగ్రెస్
- 2013 లో ఆమ్ ఆద్మీ పార్టీలో ఘోర పరాజయం
- 2015 నుంచి ఎన్నికల్లో ఊసే లేకుండా పోయిన పార్టీ

## రేవంత్ రెడ్డికి ఢిల్లీలో రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరకడం లేదు: హరీశ్ రావు




- రేవంత్ రెడ్డి అక్టోబర్ నుండి 11సార్లు ఢిల్లీకి వెళ్లారన్న హరీశ్ రావు
- రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరకడం లేదా? అని అడిగితే ఫోన్ చూపించారని ఎద్దేవా
- ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల ధర్నాకు హరీశ్ రావు మద్దతు

## జగన్ ఇంటిపై ప్రభుత్వ నిఘా.. వైసీపీ తప్పు చేసిందా?

### మాజీ సీఎం జగన్ భద్రతపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించిన వైసీపీ..

- ప్రమాదానికి గల కారణాలు తెలుసుకునేందుకు జగన్ ఇంటి చుట్టూ ఉన్న సీసీ కెమెరా ఫుటేజ్
- మాజీ సీఎం జగన్ భద్రతపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించిన వైసీపీ
- వైసీపీకి పెద్దగా నష్టం లేకపోయినా, భవిష్యత్ లో రాజకీయంగా ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదురయ్యే అవకాశాలు
- అధికార, ప్రతిపక్షాల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలకు దారితీశాయి



అమరావతి : మాజీ సీఎం జగన్ ఇంటి పరిసరాల్లో నిఘాకు ప్రభుత్వం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇటీవల జగన్ ఇళ్లు, వైసీపీ పార్టీ ప్రధాన కార్యాలయం ఎదురుగా అగ్ని ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ప్రమాదానికి గల కారణాలు తెలుసుకునేందుకు జగన్ ఇంటి చుట్టూ ఉన్న సీసీ కెమెరా ఫుటేజ్ అప్పగించాల్సిందిగా

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక



## నువు మళ్లీ గెలిస్తే రాజకీయాలు వదిలేస్తా: కేటీఆర్

మొదటి పేజి తరువాయి

జరిగిన బీఆర్ఎస్ 'రైతుదీక్ష'లో కేటీఆర్ మాట్లాడారు.'ఇక్కడ కురుక్షేత్ర యుద్ధం సాగుతోంది. 14 నెలలుగా రేవంత్‌రెడ్డి తన కుటుంబ సభ్యుల కోసం పని చేస్తున్నాడు. అల్లుడికి కట్నం కోసం లగచర్ల భూములు గుంజుకున్నాడు. కుట్రతో అదానీకి,తన అల్లుడి కంపెనీకి భూములు ఇస్తున్నాడు. బీఆర్ఎస్ కార్యకర్తలను అరెస్టు చేయించారు.లగచర్ల బాధితుల తరపున బీఆర్ఎస్ ఢిల్లీలో పోరాడింది. గిరిజనులు తలచుకుంటే రేవంత్‌రెడ్డి కొడంగల్‌లో మళ్లీ గెలవడు. రేవంత్ రెడ్డి దమ్ముంటే రాజీనామాచేసి కొడంగల్‌లో పోటీ చేసి గెలువు.ఇక్కడ మా పార్టీ అభ్యర్థికి 50 వేల మెజార్టీ కంటే ఒక్క ఓటు తక్కువ వచ్చినా నేను రాజకీయ సన్యాసం చేస్తా'అని కేటీఆర్ సవాల్ చేశారు.

రైతుదీక్షలో కేటీఆర్ కా?మెంట్స్..

రాష్ట్రంలో 25 శాతం మంది రైతులకు కూడ రుణమాఫీ కాలేదు,తమ హయాంలో 73 వేల కోట్ల రూపాయలను 12 సార్లు రైతుల ఖాతాల్లో రైతుబంధు వేశాం,ఈ ప్రభుత్వం ఒక్కొక్క రైతుకు 17 వేల 500 రూపాయలు బాకీ ,ఉంది,ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కొడంగల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయం,ఇక్కడి కంది రైతుల దాన్యం కొనుగోలు చేయలేని దుస్థితి నెలకొంది,రాష్ట్రంలో ఏ ఒక్క గ్రామంలోనైనా పూర్తి స్ధాయిలో రుణమాఫీ జరిగితే ,ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా,లగచర్లలో భూములకు ఒక్కో ఎకరానికి నీవు ఇచ్చే 20 లక్షలకు అదనంగా పార్టీ పరంగా 5 లక్షల రూపాయలు ఇస్తాం రేవంత్ రెడ్డి సొంత పొలాలు కంపెనీలకు ఇవ్వాలి,తెలంగాణలో ఎక్కడ రైతులకు,పార్టీ కార్యకర్తలకు నష్టం కలిగినా మేం రక్షణగా ఉంటాం,కొడంగల్ ఎత్తిపోతల పథకం కేవలం కమీషన్ల కోసమే

## సీఐడీ విచారణకు డుమ్మా కొట్టిన రామ్ గోపాల్ వర్మ

హైదరాబాద్ : సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మను వరుస కేసులు వెంటాడుతున్నాయి. సోషల్ మీడియాలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ లపై అనుచిత పోస్టులు పెట్టిన కేసులో ఇప్పటికే సీఐడీ విచారణకు వర్మ హాజరయ్యారు. ఇదే సమయంలో ఆయనకు మరో కేసులో సీఐడీ పోలీసులు నోటీసులు అందజేశారు. ఈరోజు విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే, తాజా సినిమా ప్రమోషన్ లో బిజీగా ఉన్నానని... విచారణకు హాజరు కావడానికి తనకు 8 వారాల సమయం ఇవ్వాలని కోరుతూ తన తరపు న్యాయవాదిని సీఐడీ కార్యాలయానికి వర్మ పంపారు. దీంతో, వర్మకు రేపు మరోసారి నోటీసులు ఇవ్వాలని సీఐడీ అధికారులు యోచిస్తున్నారు. తాజా కేసు వివరాల్లోకి వెళితే... 2019లో 'కమ్మ రాజ్యంలో కడప రెడ్లు' పేరుతో ఒక సినిమాను తెరకెక్కించారు. అయితే ఈ చిత్రం టైటిల్ పై కొందరు హైకోర్టులో పిటిషన్ వేశారు. దీంతో 'అమ్మ రాజ్యంలో కడప బిడ్డలు' అనే పేరుతో సినిమాను విడుదల చేశారు. అయితే, యూట్యూబ్ లో మాత్రం 'కమ్మ రాజ్యంలో కడప రెడ్లు' పేరుతోనే విడుదల చేశారంటూ మంగళగిరి సమీపంలోని ఆత్మకూర్ కు చెందిన బండారు వంశీకృష్ణ సీఐడీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సినిమాలోని అభ్యంతరకర సన్నివేశాలను కూడా తొలగించలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ మనోభావాలు దెబ్బతినేలా సినిమా తీశారని చెప్పారు. దీంతో, మంగళగిరిలోని సీఐడీ పోలీస్ స్టేషన్ లో నవంబర్ 29న కేసు నమోదయింది. ఈ క్రమంలో, ఆర్జీవీకి సీఐడీ పోలీసులు నోటీసులు అందించారు. ఈరోజు విచారణకు హాజరు కావాల్సి ఉండగా... ఆయన డుమ్మా కొట్టారు.

## కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు

న్యూఢిల్లీ : ప్రజాప్రతినిధుల కేసుల వేగవంతంపై దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను మార్చి 4వ తేదీకి వాయిదా వేసింది. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన నేతలు తిరిగి ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ అశ్వినీ ఉపాధ్యాయ్ 2016లో దాఖలు చేసిన పిల్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం ఈరోజు విచారణ జరిపింది. 42 మంది ఎంపీలపై క్రిమినల్ కేసులు ఉన్నాయని, కొన్నిచోట్ల ప్రజాప్రతినిధులపై 30 ఏళ్లుగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయంటూ అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా నివేదికను సమర్పించారు. ఈ నివేదికలో పలు కీలక అంశాలను పేర్కొన్నారు. దేశంలో చాలా చోట్ల కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు లేవన్నారు. నిందితులు ఏళ్లుగా విచారణకు రాకపోవడం, పదేపదే వాయిదాలు కోరుతుండటం జాప్యానికి మరో కారణమని నివేదికలో పొందుపరిచారు. ఈ నివేదికను సుప్రీంకోర్టు పరిశీలించింది. క్రిమినల్ కేసులు ఉంటే ఉద్యోగంలో చేరేందుకు అనర్హులని, అలాంటిది ప్రజాప్రతినిధులుగా ఎలా అర్హులు అవుతారని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఈ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం మరింత పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, దానికి అనుగుణంగా ఉన్నత పరిష్కారం ఆలోచించాలని సూచించింది. సుప్రీంకోర్టు ఆదేశాలను కొన్ని రాష్ట్రాలు అమలు చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేసింది. అనంతరం కేంద్రానికి, ఈసీకి నోటీసులు జారీ చేసి, తదుపరి విచారణను వాయిదా వేసింది.

## ఢిల్లీలో కాంగ్రెస్ 70 స్థానాల్లో పోటీచేస్తే 67 చోట్ల డిపాజిట్ గల్లంతు!

న్యూఢిల్లీ : గతంలో ఢిల్లీని పదిహేనేళ్ల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఇటీవలి ఎన్నికల్లో ఘోర పరాజయం మూటగట్టు కుంది. మొత్తం 70 నియోజకవర్గాల్లో అభ్యర్థులను బరిలోకి దింపగా.. కేవలం ముగ్గురికి మాత్రమే డిపాజిట్ దక్కింది. ఏకంగా 67 మంది కాంగ్రెస్ అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు. పార్టీ సీనియర్ షీలా దీక్షిత్ నేతృత్వంలో 1998 నుంచి మూడు టర్మ్ లు ఢిల్లీని కాంగ్రెస్ పార్టీ పాలించింది. 2013లో ఆమ్ ఆద్మీ పార్టీ ఎంట్రీతో ఢిల్లీలో కాంగ్రెస్ ప్రాభవం కోల్పోయింది. కేవలం ఎనిమిది సీట్లకు పరిమితమైంది. ఆ తర్వాత 2015 లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీచేసిన ఒక్క అభ్యర్థి కూడా గెలవలేదు. 2020 ఎన్నికలతో పాటు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఆ పార్టీ ఖాతా తెరవలేదు. వరుసగా మూడుసార్లు ఢిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్.. ఆ తర్వాత వరుసగా మూడు అసెంబ్లీ ఎన్నికల్లోనూ సున్నాకే పరిమితమైంది. తాజా ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ మరింత దీనస్థితికి చేరుకుంది. పార్టీ తరఫున పోటీ చేసిన అభ్యర్థులకు కనీసం డిపాజిట్ కూడా దక్కలేదు. ఈ నెల 5న జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 70 నియోజకవర్గాల్లో మొత్తం 699 మంది అభ్యర్థులు పోటీపడగా.. 555 మంది అభ్యర్థులు డిపాజిట్ కోల్పోయారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 67 మంది ఉండడం గమనార్హం. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ అభ్యర్థులు ఇంత దారుణంగా ఓడిపోవడం అందర్నీ షాక్ కు గురిచేసింది. ఆమ్ ఆద్మీ పార్టీ, బీజేపీ, జేడీయూ, ఎల్జేపీ తరఫున పోటీ చేసిన అభ్యర్థులంతా డిపాజిట్ దక్కించుకోవడం విశేషం. నియోజకవర్గంలో పోలైన ఓట్లలో కనీసం ఆరో వంతు ఓట్లు కూడా కాంగ్రెస్ అభ్యర్థులు దక్కించుకోలేకపోవడం కాంగ్రెస్ పార్టీ దీనస్థితిని వెల్లడిస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## రేవంత్ రెడ్డికి ఢిల్లీలో రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరకడం లేదు: హరీశ్ రావు

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఏడాది అక్టోబర్ నుండి ఇప్పటి వరకు 11 సార్లు ఢిల్లీకి వెళ్లారని, కానీ ఢిల్లీలో రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరకడం లేదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి ఇక్కడ ఏం చేస్తున్నారో ఢిల్లీ పెద్దలకు అర్థమైందన్నారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరకక ఆయన వెళుతున్నారు, వస్తున్నారని ఎద్దేవా చేశారు. "మీకు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరకడం లేదట సర్" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మీడియా ప్రతినిధులు కూడా ప్రశ్నించారని వ్యాఖ్యానించారు. మీడియా ప్రతినిధుల ప్రశ్నకు, నాతో మాట్లాడారు చూడండంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఫోన్ తీసి చూపించారని, అలా ఫోన్ తీసి చూపించారంటే ఆయన పరువు పోయినట్లే అన్నారు. హైదరాబాద్‌లోని ధర్నాచౌక్‌లో తెలంగాణ గ్రామీణ వైద్యుల సమాఖ్య ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యులు ధర్నాకు దిగారు. ఆర్ఎంపీ, పీఎంపీలపై మెడికల్ కౌన్సిల్ దాడులు ఆపాలని డిమాండ్ చేస్తూ ఆందోళన నిర్వహించారు. తమకు శిక్షణా తరగతులు నిర్వహించాలన్నారు. ఈ నిరసన కార్యక్రమానికి హాజరైన హరీశ్ రావు మాట్లాడుతూ, ఆర్ఎంపీ, పీఎంపీలపై వేధింపులు ఆపాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ఎంపీలను భయపెడుతోందని ఆరోపించారు. వారిపై ఉన్న అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి, విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆర్ఎంపీ, పీఎంపీలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## 'ప్రజాస్వామ్యంలోభౌతిక దాడులకు ఏ మాత్రం స్థానం లేదు'

మొదటి పేజి తరువాయి

వారు ఉన్నతస్థాయి పదవులను త్యజించి సనాతన ధర్మ పరిరక్షణకు అంకిత భావంతో సేవలు అందిస్తూ, భక్తులకు ఆధ్యాత్మిక మార్గద ర్శనం చేస్తూ ఉన్నతమైన ధార్మిక విలువలను పాటిస్తున్నారు. అటు వంటి గౌరవప్రదమైన అర్చక వృత్తిలో ఉన్న వ్యక్తిపై జరిగిన ఈ అమానుష దాడి నిందనీయం,బాధాకరం, దురదృష్టకరం. ప్రజా స్వామ్యంలో ఇలాంటి దౌర్జన్య చర్యలకు, బెదిరింపులకు, భౌతిక దాడులకు ఏ మాత్రం స్థానం లేదు. ఇది కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దాడి మాత్రమే కాకుండా, సనాతన ధర్మంపై జరిగిన దాడిగా భావించాలి. ఎలాంటి లాభాపేక్ష లేకుండా.. యువతకు, విద్యార్థులకు ఆధ్యాత్మిక దిశానిర్దేశం చేస్తున్న శ్రీ రంగరాజన్.. దేవాలయాలను, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే విషయంలో, ఆలయాల వారసత్వ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడే విషయంలో ముందువరసలో ఉన్నారు. దీన్ని సమాజంలోని ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలి. సంబంధిత అధికార యంత్రాంగం ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టడి చేయాలని డిమాండ్ చేస్తున్నాను. బీజేపీ శ్రీ రంగరాజన్ గారికి అన్నిరకాలుగా అండగా నిలబడుతుంది మనవిచేస్తున్నాను' అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

**దాడి ఇలా..**

సీఐ పవన్‌కుమార్ కథనం ప్రకారం శుక్రవారం రంగరాజన్ ఇంటికి కొందరు వ్యక్తులు వచ్చారు. రామరాజ్య స్థాపన కోసం తమతో కలిసి పని చేయాలని, సైన్యాన్ని తయారు చేయాలని కోరారు. ఉగాది వరకు సమయం ఇస్తున్నామని, సహకరించకుంటే నిన్ను ఎవరూ కాపాడలేరని హెచ్చరించారు. రంగరాజన్ అంగీకరించకపోవడంతో వాగ్వాదం జరిగింది. దీంతో నిందితులు రంగరాజన్‌పై దాడికి పాల్పడ్డారు. సీసీ కెమెరా దృశ్యాల ఆధారంగా కేసు దర్యాప్తు జరిపామని, ప్రధాన నిందితుడు వీరరాఘవరెడ్డిని ఆదివారం అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించామని వెల్లడించారు.

## మారుతున్న ప్రజల మూడ్ - చంద్రబాబు అనూహ్య నిర్ణయం..!!

మొదటి పేజి తరువాయి



ఏపీ, తెలంగాణ, ఢిల్లీలో భారీగా సంక్షేమ పథకాలు అందించిన పార్టీలనే ప్రజలు ఓడించారు. దీంతో, పబ్లిక్ మూడ్ ఎలా ఉందనే అంశం పై చంద్రబాబు ఫోకస్ చేసారు. దీనికి అనుగుణంగా ఇప్పుడు కీలక నిర్ణయాలు తీసుకునేందుకు సిద్దమయ్యారు.

బడ్జెట్ సమావేశాలు :- ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు అవుతోంది. అధికారంలోకి వచ్చిన తరువాత ఓట్ ఆన్ అకౌంట్ , జూలైలో చంద్రబాబు ప్రభుత్వం బడ్జెట్ లు ప్రవేశ పెట్టింది. ఇప్పుడు వచ్చే ఆర్దిక సంవత్సరం 2025 - 26 పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు అసెంబ్లీ సమావేశాల నోటిఫికేషన్ జారీ అయింది. ఈ నెల 24 నుంచి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. తొలి రోజున గవర్నర్ ప్రసంగంతో సమావేశాలు మొదలవుతాయి. ఈ నెల 28న ప్రభుత్వం అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టనుంది. జూన్ లో ప్రభుత్వం ఏర్పాటు తరువాత సూపర్ సిక్స్ హామీల్లో ఉచిత గ్యాస్ పథ కం అమల్లోకి తెచ్చారు. మిగిలిన పథకాలు వచ్చే ఆర్దిక సంవత్సరంలో అమలుకు నిర్ణయించారు.

మారుతున్న లెక్కలు :- ఇందుకు అనుగుణంగా బడ్జెట్ ప్రతిపాదనలు సిద్దం చేస్తున్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు పైన కసరత్తు జరుగుతోంది. ప్రతీ మహిళకు నెలకు రూ 1500 హామీ అమలు పైన ఇంకా నిర్ణయం తీసుకోలేదు. అయితే, పథకాల నిర్వహణ చేయాలంటే ఉన్న ఆర్దిక ఇబ్బందులను చంద్రబాబు పదే పదే ప్రస్తావిస్తున్నారు. ఏపీలో జగన్ పూర్తిగా సంక్షేమ పథకాల కోసమే భారీగా నిధులు ఖర్చు చేసారు. తెలంగాణలో కేసీఆర్, ఢిల్లీలో కేజ్రీవాల్ సైతం ఇదే విధంగా సంక్షేమ పథకాలు కొనసాగించారు. కానీ, ఈ ముగ్గురు ఎన్నికల్లో ఓడిపోయారు. అంతగా పథకాలు అమలు చేసిన జగన్ ను ఓడించిన తరువాత.. సంక్షేమ పథకాల కోసం ఈ స్థాయిలో ఖర్చు అవసరమా అనే చర్చ రాజకీయంగా మొదలైంది.

కసరత్తు :- కానీ, ఇదే సమయంలో చంద్రబాబు పథకాల అమలు కష్టమైనా రాజకీయంగా తప్పదనే నిర్ణయాని కి వచ్చినట్లు తెలుస్తోంది. నాడు హామీల అమలులో పవన్ సైతం బాధ్యత తీసుకున్నారు. ఢిల్లీలో బీజేపీ సైతం భారీగా సంక్షేమ పథకాలకు హామీ ఇచ్చిన అంశాన్ని పార్టీ నేతలు గుర్తు చేస్తున్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయకపోతే జగన్ కు రాజకీయంగా వెంటాడే అవకాశం ఉందని టీడీపీ నేతలు భావిస్తున్నారు. దీంతో, సంక్షేమం దశల వారీగా అమలు చేస్తూ.. అదే సమయంలో అభివృ ద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలనే చర్చ సాగుతోంది. అయితే, ఆర్దికంగా ఉన్న ఇబ్బందులు సమస్యగా మారుతున్నాయి. దీంతో, ఈ సారి ప్రభుత్వం ప్రవేశ పెట్టే బడ్జెట్ లో కేటాయింపులు ఏ విధంగా ఉంటాయనేది.. రాజకీయంగా రాష్ట్రంలో ఆసక్తిని పెంచుతోంది.

## సోనియా పేరుతో ఓట్లు అడిగితే ఏం లాభమో చెప్పిన సీఎం రేవంత్

మొదటి పేజి తరువాయి



కాంగ్రెస్ అధినాయకత్వం మీద తనకున్న విధేయతను చాటేందుకు అస్సలు వెనుకాడరు. అందుకోసం తనను తాను తగ్గించుకోవటానికి సిద్ధపడుతుంటారు. తాజాగా అలాంటి తీరునే ప్రదర్శించిన ఆయన..రేవంత్ తెలివే తెలివి అన్న భావన కలిగేలా చేశారని చెప్పాలి. ఎన్నికల వేళలో.. తాము సోనియాగాంధీ పేరుతోనే ఓట్లు అడుగుతామని.. తన పేరుతో ఓట్లు అడిగితే జరిగే నష్టాన్ని భలేగా అభివర్ణించారు. అదే సమయంలో ప్రధాని నరేంద్ర మోడీ పేరుతో బీజేపీ స్థానిక ఎన్నికల్లోనూ ఓట్లు అడుగుతుందంటూ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ప్రజలను జాతీయ నాయకుల పేరుతో ఓట్లు అడిగితే ఫలితం ఉంటుందన్న రేవంత్ వాదనను ఆయన మాటల్లో చూస్తే.. "సర్పంచ్ ఎన్నికల్లో కూడా బీజేపీ మోడీ పేరుతో ఓట్లు అడుగుతోంది. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి పేరుతో ఓట్లు అడిగితే.. ఓటరు అగ్రకులాన్ని చూస్తాడు. తాము బీసీలమని.. రేవంత్ కు ఎందుకు వేయాలని ప్రశ్నిస్తారు. అదే సోనియాగాంధీ పేరుతో ఓట్లు అడిగితే కులాన్ని పెద్దగా పట్టించుకోరు. మేం అసెంబ్లీ ఎన్నికల్లో సోనియా గాంధీ పేరుతోనే ఓట్లు అడిగాం. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాను గెలిపించాలని కోరాం' అంటూ చెప్పారు. సీఎం రేవంత్ మాటల్ని విన్నప్పుడు ఆయన గడుసుతనం కనిపిస్తుంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగిన వాతావరణం వేరు. ఆ సందర్భంగా కేసీఆర్ మీద కంటే కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మీద ఉన్న వ్యతిరేకత ఆ పార్టీ కొంపముంచింది. దీనికి తోడు కేసీఆర్ ఫ్యామిలీ మీద ఉన్న కోపం తప్పించి.. గులాబీ బాస్ కేసీఆర్ మీద వ్యతిరేకత పెద్దగా లేదనే చెప్పాలి. నిజానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అతి కొద్దిమందిని మార్చారే తప్పించి.. వ్యతిరేకత ఉన్న వారిని మార్చేసి.. కొత్త అభ్యర్థులను బరిలోకి దించి ఉంటే ఫలితం మరోలా ఉండేది. కానీ.. విజయం సాధించిన రేవంత్.. వేరే రాష్ట్రంలో జరిగిన కార్యక్రమంలో తమ పార్టీ విజయం వెనుక ఉన్న కారణం సోనియా అంటూ క్రెడిట్ మొత్తం ఆమె ఖాతాలో వేయటం ద్వారా.. తన విధేయతను జాతీయ స్థాయిలో చాటుకున్నారని చెప్పాలి. రేవంత్ పేరుతో ఓట్లు అడిగితే బీసీలు ఎందుకు ఓట్లు వేయాలని అడుగుతారంటూ కొత్త వాదనను వినిపించిన సీఎం తన వాదనలోలాజిక్ మిస్ అయ్యారు. రేవంత్ పేరుతో ఓట్లు అడిగితే.. బీసీలు ప్రశ్నిస్తారన్నప్పుడు.. సోనియా పేరుతో ఓట్లు అడిగితే.. విదేశీయురాలన్న ప్రశ్నను ఓటర్లు ఎందుకు లేవనెత్తరు? అన్న ప్రశ్నకు సీఎం రేవంత్ ఏమని బదులిస్తారు? 2014లో జరిగిన లోక్ సభ ఎన్నికల వేళలో సోనియాగాంధీ జాతీయతను తరచూ ప్రశ్నించటం ద్వారానే బీజేపీలబ్ధి పొందిన విషయాన్ని రేవంత్ మర్చిపోయారా? అన్నది ప్రశ్న. ఏమైనా.. పార్టీ పట్ల.. పార్టీ అధినాయకత్వం విషయంలో తనకున్న కమిట్ మెంట్ ఎంతన్న విషయాన్ని చాటి చెప్పటం ద్వారా.. రేవంత్ తన తెలివిని మరోసారి ప్రదర్శించారని మాత్రం చెప్పక తప్పదు.

## ట్రంప్ బాటలో... అక్రమ వలసదారుల యూకే ఉక్కుపాదం

ఢిల్లీ : అక్రమ వలసదారులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసింది. యూఎస్ ఎయిర్ ఫోర్స్ కు చెందిన విమానంలో తొలి విడతలో 104 మంది భారతీయులను వెనక్కి పంపించారు. ఇప్పుడు ట్రంప్ బాటలో యూకే కూడా పయనిస్తున్నట్టు అర్థమవుతోంది. తమ దేశంలోకి అక్రమంగా ప్రవేశించి ఉపాధి పొందుతున్న 600 మందికి పైగా వలసదారులను యూకేలో అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ... యూకేలో అక్రమ వలసలు పెరిగాయని చెప్పారు. చాలా మంది ఇక్కడ అక్రమంగా పనిచేస్తున్నారని తెలిపారు. చట్ట వ్యతిరేక వలసలకు ముగింపు పలుకుతామని చెప్పారు. గత ఏడాది జులైలో బ్రిటన్ లో లేబర్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచే కీర్ స్టార్మర్ ప్రభుత్వం బోర్డర్ సెక్యూరిటీపై దృష్టి సారించింది. ఈ ఏడాది జనవరిలో ఇమిగ్రేషన్ అధికారులు వందల మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేశారు. వీరంతో రెస్టారెంట్లు, బార్లు, కార్ వాషింగ్ కేంద్రాలు, ఇతర స్టోర్లలో పని చేస్తున్నారు. కొన్ని క్రిమినల్ గ్యాంగ్ లు ప్రమాదకర మార్గాల్లో వీరిని యూకేకు తీసుకొచ్చినట్టు అధికారులు తెలిపారు. కొందరు ఇంగ్లీష్ ఛానల్ ను ఈదుకుంటూ దేశంలోకి వచ్చినట్టు తేలిందని చెప్పారు.

## ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాఫిక్ జామ్... 300 కి.మీ. మేర నిలిచిన వాహనాలు

న్యూఢిల్లీ : ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. ఆదివారం పెద్ద సంఖ్యలో జనం కుంభమేళాకు బయలుదేరడంతో ప్రయాగ్ రాజ్ వెళ్లే మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాఫిక్ జామ్ ఇదేనని, సుమారు 300 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయని అధికార వర్గాల సమాచారం. హైవేపై భారీ ట్రాఫిక్ జామ్ కారణంగా ముందుకు వెళ్లలేక, వెనక్కి తిరిగి రాలేక జనం అవస్థలు పడుతున్నారు. ఆకలిదప్పులతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గంటల తరబడి ట్రాఫిక్ కదలడంలేదని, ప్రయాగ్ రాజ్ ఇంకా 300 కిలోమీటర్ల దూరం ఉందని ఓ వాహనదారుడు చెప్పారు. మరోవైపు, భక్తుల రద్దీ కారణంగా సంగం రైల్వే స్టేషన్ ను అధికారులు వచ్చే శుక్రవారం వరకు మూసివేశారు. యూపీ సర్కారు వైఫల్యం వల్లే కుంభమేళాకు వెళుతున్న భక్తులు అవస్థలు ఎదుర్కొంటున్నారని సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ ఆరోపించారు. హైవేపై ట్రాఫిక్ జామ్ వీడియోను షేర్ చేస్తూ... దీనికి సీఎం యోగి అసమర్థతే కారణమని మండిపడ్డారు. ట్రాఫిక్ జామ్ ను క్లియర్ చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కుంభమేళా నిర్వహణలో యోగి ప్రభుత్వం విఫలమైందనే దానికి ఈ ట్రాఫిక్ జామే కారణమని అఖిలేశ్ చెప్పుకొచ్చారు. ప్రతిచోట వాహనాల రద్దీ నెలకొనడంతో భక్తులకు ఆహార ధాన్యాలు, కూరగాయలు, ఔషధాలు, పెట్రోల్, డీజిల్ వంటివి అందటంలేదని, ఆహారం, విశ్రాంతి లేక భక్తులు నీరసించిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## జగన్ అసెంబ్లీ రూల్స్ తెలుసుకుంటే బాగుంటుంది



అమరావతి : ఈ నెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, వైసీపీ నేతలు మాటలు వింతగా ఉన్నాయని విమర్శించారు. అసెంబ్లీలో చంద్రబాబుకు ఎంత సమయం ఇస్తారో, తనకూ అంత సమయం ఇవ్వాలని జగన్ అడుగుతున్నారని వెల్లడించారు. అసలు జగన్ కు ప్రతిపక్ష నేత హెూదాయే లేదని అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. జగన్ అసెంబ్లీ నియమ నిబంధనలు తెలుసుకోవాలని హితవు పలికారు. ఎలాంటి అనుమతి లేకుండా 60 రోజులు అసెంబ్లీ రాకుండా ఉంటే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవచ్చని అయ్యన్న వెల్లడించారు. నిర్దిష్ట కారణం వల్ల అసెంబ్లీకి రాలేకపోతున్నాను అంటూ స్పీకర్ కు లేఖ ఇవ్వాలని... సభ్యుల లేఖలో సహేతుక కారణం ఉంటే స్పీకర్ అనుమతి ఇస్తారని వివరించారు. సభకు రాని సభ్యులు వ్యక్తిగతంగా లేఖలు ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. అలాగని, అసెంబ్లీ హాజరు జాబితాలో నకిలీ సంతకాలు పెట్టేందుకు కుదరదని స్పష్టం చేశారు. వైసీపీలో మిగతా ఎమ్మెల్యేలకు జగన్ మాట్లాడే అవకాశం ఇవ్వాలని, వారి నియోజకవర్గాల సమస్యలను చెప్పుకునే అవకాశం ఇవ్వాలని అయ్యన్న సూచించారు. సభకు వచ్చి సమస్యలపై మాట్లాడాలని జగన్ ను, వైసీపీ నేతలను కోరుతున్నానని తెలిపారు.

## జగన్ ఇంటిపై ప్రభుత్వ నిఘా.. వైసీపీ తప్పు చేసిందా?



పోలీసులు రెండు రోజుల క్రితం కోరారు. కానీ వైసీపీ స్పందించకపోవడంతో ప్రభుత్వమే మాజీ సీఎం ఇంటి చుట్టూ సీసీ కెమెరాలను అమర్చుతోంది. మాజీ సీఎం జగన్ భద్రతపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించిన వైసీపీ.. ప్రభుత్వం అడిగిన పుటేజీ ఇవ్వక తప్పుచేసిందా? అనే చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. వైసీపీ సీసీ పుటేజీ ఇవ్వకపోవడంతో అదే అదునుగా భావించిన ప్రభుత్వం తాడేపల్లి పోలీసుల ద్వారా జగన్ ఇళ్లు, అటు వైపు వచ్చిపోయే రోడ్లపై ప్రత్యేక నిఘాకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసింది. ఈ కెమెరాలను తాడేపల్లి పోలీసు స్టేషన్ నుంచి ఆపరేట్ చేస్తారు. దీనివల్ల జగన్ ఇళ్లు, వైసీపీ ఆఫీసుల్లో ఏం జరుగుతుంది? ఎవరెవరు వచ్చిపోతున్నారు? అన్న విషయం ఎప్పటికప్పుడు ప్రభుత్వం తెలుసుకునే వీలు కల్పించినట్టైందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ పరిణామం వల్ల ఇప్పటికిప్పుడు వైసీపీకి పెద్దగా నష్టం లేకపోయినా, భవిష్యత్ లో రాజకీయంగా ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయని పరిశీలకులు అంటున్నారు. వైసీపీ నేతలతో నిరంతరం టచ్ లో ఉండే నేతలు, ప్రభుత్వ వ్యతిరేకులను సులువుగా గుర్తించేలా ప్రభుత్వం జగన్ ఇంటి వద్ద ఉన్న సీసీ కెమెరాలను ఉపయోగించుకుంటుందని అభిప్రాయపడుతున్నారు. జగన్ భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తున్న వైసీపీ.. ఆఫీసు సీసీ కెమెరా పుటేజీని ఇస్తే ఈ పరిస్థితి తలెత్తే అవకాశం లేదని అంటున్నారు. ఏదైనా జగన్ ఇంటిపై నిఘాకు వైసీపీయే ప్రభుత్వానికి వీలు కల్పించిందనే టాక్ వినిపిస్తోంది. కొద్ది రోజుల క్రితం జగన్ ఇంటి పరిసరాల్లో ఎండిన గడ్డి తగలబడిన విషయం తెలిసిందే. ఈ గడ్డికి నిప్పు ఎవరు పెట్టారో గానీ, అక్కడ చెలరేగిన మంటలు రాజకీయంగా దుమారం రేపాయి. అధికార, ప్రతిపక్షాల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలకు దారితీశాయి. ఈ నేపథ్యంలోనే జగన్ భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ వైసీపీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ప్రమాదంపై దర్యాప్తులో భాగంగా పోలీసులు వైసీపీ కార్యాలయం వద్ద ఉన్న సీసీ పుటేజీని పరిశీలించాలని కోరారు. అయితే వైసీపీ స్పందించకపోవడంతో భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా సీసీ కెమెరాలు అమర్చుతున్నట్లు పోలీసులు చెబుతున్నారు.

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వర్గీయ శ్రీమతి మంజుల వెంకట నారాయణమ్మ గారి జ్ఞాపకార్థం నిరుపేదలకు భోజనం పంపిణీ



పొదిలి (జనం రిపోర్టర్ ):అనంతపూర్ వాస్తవ్యులు కీర్తిశేషులు స్వర్గీయ శ్రీమతి మంజుల వెంకట నారాయణమ్మ గారి జ్ఞాపకార్థం వారి భర్త శ్రీ మంజుల ఆంజనేయులు గారు మరియు వారి కుటుంబ సభ్యులు ఈరోజు నలుగురు నిరుపేదలకు భోజనం పెట్టాలన్న మంచి ఉద్దేశం తోటి హెూప్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ వారి ద్వారా దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ వారికి భోజనం పంపిణీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ భోజనాన్ని ఈరోజు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొదిలి కాలేజీ రోడ్డులో తిరుగుతున్న నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగింది భోజనం అందుకున్న నిరుపేదల తరపున ఫౌండర్ స్వర్గీయ శ్రీమతి మంజుల వెంకట నారాయణమ్మ గారి కుటుంబం నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, ఆంజనేయులు, రాధా, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డీజిల్ దొంగలను పట్టుకున్న పెదకాకాని పోలీసులు కార్ షిఫ్ట్ డిజైర్ స్వాధీనం



పెదకాకాని (జనం రిపోర్టర్ ):పెదకాకాని .47/2025 303(2) కేసులో ఈ రోజు అనగా 09-02-2025 వ తేదీన పల్లాలమ్మ చెరువువద్ద ముద్దాయిలు అయిన 1) సాధనాల విజయ్ బాబు యాకోబు, మల, 26 మునుగోడు గ్రామము, అమరావతి మండలము 2) కొలికొండ వెంకట రావు నాగేశ్వర రావు ,యాదవ, 27 మునుగోడు గ్రామము, అమరావతి మండలము 3) అబ్బినేని వెంకట నరసయ్య ఏ నాని, రమేష్ ,కమ్మ,23 ఎతీం, మునుగోడు గ్రామము, అమరావతి మండలము అను ముద్దాయిలను పెదకాకాని .47/2025 303(2) కేసులో ఈ రోజు అనగా 09-02-2025 వ తేదీన పల్లాలమ్మ చెరువువద్ద ముద్దాయిలు అయిన 1) సాధనాల విజయ్ బాబు యాకోబు, మల, 26 మునుగోడు గ్రామము, అమరావతి మండలము 2) కొలికొండ వెంకట రావు నాగేశ్వర రావు , యాదవ, 27 మునుగోడు గ్రామము, అమరావతి మండలము 3) అబ్బినేని వెంకట నరసయ్య ఏ నాని, రమేష్ , /కమ్మ,23 మునుగోడు గ్రామము, అమరావతి మండలము అను ముద్దాయిలను పెదకాకాని ఆటోనగర్ నందు పట్టుకొని 5800/- రూపాయలు విలువగల డీజిల్ ను మరియు షిఫ్ట్ డిజైర్ కారు ను రికవరీ చేయడము జరిగినది.

## భారీ స్థాయి లో నామినేషన్ వేసిన లక్ష్మణరావు.






గుంటూరు(జనం రిపోర్టర్)ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా వివిధ ప్రజా సంఘాలు బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావు నామినేషన్ సభ గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె ఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ...అధికార, కుల, ధన బలం మనకు లేదు మనకు ఉన్న బలం మన కార్యకర్తలే అని అన్నారు. పిడిఎఫ్ అభ్యర్థిగా గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ పట్టభద్రులను కలిసి పిడిఎఫ్ అభ్యర్థికి ఓటు వేసే విధంగా చేయాలని కోరారు. నామినేషన్ కార్యక్రమానికి విచ్చేసిన ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల నుండి వచ్చిన వివిధ ప్రజా సంఘాల నాయకులకు, అభిమానులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పిడిఎఫ్ అభ్యర్థిగా నామినేషన్ వేయడానికి గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీతో బయలుదేరి కలెక్టర్ ఆఫీస్ లో నామినేషన్ దాఖలు చేశారు.

## ప్రణాళికాబద్ధంగా చదివితే మంచి ఫలితాలు: బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు శివ ప్రకాష్



రంగారెడ్డి జిల్లా (జనం రిపోర్టర్ ):: విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదివితే మంచి మార్కులు సాధించి పాఠశాలకి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు శివ ప్రకాష్ పేర్కొన్నారు. సోమవారం శివ ప్రకాష్ మిత్రుడు కీర్తిశేషులు శ్యామల శ్యామ్ జయంతి సందర్భంగా చైతన్యపురి డివిజన్ లోని ఆదర్శ అనాథ శరణాలయంలో విద్యార్థులతో కేక్ కట్ చేయించి, పండ్లు, బిస్కెట్లు, అల్పాహారం పంపిణీ చేశారు. అనంతరం కొత్తపేట్ లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సుమారు వందమంది పదవ తరగతి చదివే విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా శివ ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్య సాధన కోసం కష్టపడితే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల పై కూడా ఆసక్తి చూపాలని తెలియజేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం కష్టపడుతున్న తల్లిదండ్రులను ప్రతి విద్యార్థి గుర్తుంచుకోవాలని సూచించారు. విద్యార్థులు పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని శివ ప్రకాష్ కోరారు. కార్యక్రమంలో అజయ్ కుమార్, రాకేష్, రవి యాదవ్, సాయి యాదవ్, కళ్యాణ్, సూర్య, సుబ్బు, గణేష్, తరుణ్, ఆసిఫ్, గని తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరి బాలాజీ ఆలయ అర్చకుని పై దాడిని ఖండించండి



ఆత్మకూర్ వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ):రాష్ట్ర ధూప దీప అర్చక సంఘం అధ్యక్షులు శ్రీ వాసుదేవ శర్మ గారి ఆదేశానుసారం నిన్న జరిగినటువంటి శ్రీ చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన ఆచారాలు అందించారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ అర్చకులు శ్రీ రంగరాజన్ దాడి చేయటం అమానుషమని వనపర్తి జిల్లా ఇటువంటి సంఘటనలు జరగడం దురదృష్టమని దాడి చేసిన వారిని కఠినమైన శిక్ష విధించాలని ఇటువంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం దృష్టి సాధించాలని డిమాండ్ చేశారు. లక్ష్మీకాంతాచార్యులు ప్రధాన కార్యదర్శి శ్రీధర్ జోషి ఆత్మకూరు బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు శ్రీ బాలింగయ్య వెంకట నరసింహారావు భీమ్సేన్ జోషి గుండా చారి రాఘవేంద్రరావు శ్రీ ప్రభాకర్ రావు వెంకట నరసింహారావు జూరాల రవి తోటి అర్చక సోదరులందరూ ఈ ఘటనపై నిరసన తెలిపారు.

## చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ ను సౌందర్యను పరామర్శించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి పాడి కౌశిక్ రెడ్డి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డిమీడియాతో కేటీఆర్..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి: మొయినాబాద్ (జనం రిపోర్టర్ ):చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకుడు రంగరాజన్ ఆలయంలో సేవలు అందిస్తున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అధోగతి పాలయ్యిందిఇది అత్యంత దుర్మార్గమైన నీచమైన కార్యక్రమంఇది ఎవరు చేసినా ఏ పేరిట చేసిన ఏ యెజెండ తో చేసిన ఉపేక్షించకూడదుదైవ సేవలో నిమగ్నమయ్యే రంగరాజన్, సౌందర్య రాజ్యం కుటుంబ పరిస్థితి ఈ విధంగా ఉందంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చుఈ దాడికి పాల్పడ్డవారు ఏ ముసుగులో ఉన్న ఈ జెండా పట్టుకున్న వారిని కఠినాతి కఠినంగా శిక్షించాలిఈ దాడి చేసిన వారిని చట్టపరంగా శిక్షించాలిభవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి కేటీఆర్ అన్నారు.



## మర్పల్లిమండలం పెద్దాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన మెథడిస్ట్ చర్చి ప్రారంభోత్సవంలో పాల్గొన్న వికారాబాద్ జిల్లాబి ఆర్ స్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్..!!





వికారాబాద్ జిల్లా పరిధిలోని : మర్పల్లి (జనం రిపోర్టర్ ):మర్పల్లి మండల పరిధిలోని మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మాజీ జడ్పిటిసి మదు, సీనియర్ నాయకులు బట్టు రమేష్ మాజీ వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డిలి, మాజి సర్పంచ్ ఇందిర అశోక్, గోపాల్ రెడ్డి, రాచన్న, జైపాల్ రెడ్డి నాయకులు మధుకర్మాజీ వైస్ ఎంపీపీ అంజయ్య పిఏసిఎస్ డైరెక్టర్ యాదయ్య మండల్ మైనార్టీ అధ్యక్షులు షఫీ, పట్లూరు గ్రామ పార్టీ అధ్యక్షులు అశోక్లి, ఉపాధ్యక్షులు మిత్రలి, నాయకులు గౌస్ భాయ్, ఖాజా భాయ్, శ్రీకాంత్, ప్రభాకర్ రెడ్డి, రాంచందర్, సునీల్, నర్సిములు, అలీమ్ పెద్దాపూర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## వేజెండ్ల లో నేషనల్ డీ వార్మింగ్ డే కార్యక్రమం.



పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వేజెండ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో సోమవారం జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కే అన్నపూర్ణ పాల్గొని విద్యార్థులకు జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమం ప్రాధాన్యతను వివరించారు. ప్రతి విద్యార్థి విద్యతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి ఆరోగ్యవంతంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రతి విద్యార్థికి ఆల్బెండజోల్ మందు బిళ్ళలను వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు కే బాబురావు, కె రక్షిత , ఆరోగ్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా నూతన మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ని కలిసిన దివ్యాంగ సంఘాల నాయకులు



పొదిలి (జనం రిపోర్టర్ ):ప్రకాశం జిల్లా మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన శ్రీ. శ్రీహరి గారిని ఒంగోలులోని మెప్మా ప్రధాన కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపిన జాతీయ విభిన్న ప్రతిభావంతుల హక్కుల సాధన ట్రస్ట్ చైర్మన్ సులోచన రాణి..ఈరోజు ఒంగోలు మెప్మా ప్రధాన కార్యాలయంలో నూతన బాధ్యతలు స్వీకరించిన ప్రకాశం జిల్లా మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీహరి గారిని కలిసి ఒంగోలు నగర పరిధిలోని దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసి ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలను అందేటట్టు చర్యలు తీసుకోవాలని మరియు టౌన్ వికలాంగుల సమాఖ్య మరల పునరుద్ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లాలోని అన్ని మెప్మా కార్యాలయాలలో ర్యాంపులు, వీల్ చైర్లు ఏర్పాటు చేసే విధంగా సత్వర చర్యలు తీసుకోవాలని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా కోరారు. అలాగే జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 పోస్టర్ మరియు పుస్తకావిష్కరణ ప్రాజెక్టు డైరెక్టర్ గారి చేతుల మీదుగా ఆవిష్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ అమీర్ హంజా, వి.హెచ్.పి.ఎస్.నగర అధ్యక్షులు ఉలిచి.కోటేశ్వరరావు దివ్యాంగుల విద్యార్థి విభాగం అధ్యక్షులు పసుమర్తి రాజేష్, గండి కార్తీక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్ యూనివర్సిటీకుం జాతీయ స్థాయిలో స్వయం ఎన్పీటీఈఎల్ "ఏఏ" గ్రేడ్.



పొన్నూరు (జనం రిపోర్టర్ ):చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకు ఐఐటీ మద్రాస్ విడుదల చేసిన జాతీయస్థాయి స్వయం ఎన్పీటీఈఎల్ ర్యాంకింగ్స్లో "ఏఏ గ్రేడ్" లభించిందని యూనివర్సిటీ వైస్ చాన్స్లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్వయం ఎన్పీటీఈఎల్ విడుదల చేసిన ర్యాంకింగ్స్లో జాతీయస్థాయిలో 100లోపు ర్యాంక్ సాధించి "ఏఏ గ్రేడ్"ను సొంతం చేసుకుందన్నారు. ఎన్పీటీఈఎల్ నిర్వహించిన వివిధ రకాల కోర్సులలో విజ్ఞాన్స్ యూనివర్సిటీకు చెందిన విద్యార్థులు పాల్గొని 2814 కోర్సు సర్టిఫికెట్లు సాధించారన్నారు. వీటిలో 51 మందికి టాపర్స్, 29 గోల్డ్, 271 సిల్వర్, 978 ఎలైట్, 1536 మంది సాధారణ ఉత్తీర్ణత సర్టిఫికెట్స్ సాధించారని వెల్లడించారు. 2024వ సంవత్సరంలో ఎన్పీటీఈఎల్ నిర్వహించిన వివిధ రకాల కోర్సులలో జూలై నుంచి డిసెంబర్ వరకు నిర్వహించిన కోర్సులలో ఉత్తమ ప్రతిభకు గాను విజ్ఞాన్స్ యూనివర్సిటీకు ఈ "ఏఏ గ్రేడ్" లభించిందని వెల్లడించారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ వరుసగా 7వ సారి 100లోపు ర్యాంక్ సాధించిందని పేర్కొన్నారు. "ఏఏ గ్రేడ్" సాధించడానికి కృషి చేసిన టీం సభ్యులను విజ్ఞాన్స్ యూనివర్సిటీ సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి ( ఎమ్మెస్, ఎఫ్.పీ.ఓఎస్), వైస్ చాన్స్లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు అభినందించారు.

## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి పుంగనూరు ఆవును అందజేసిన భక్తుడు భానూరి కృష్ణ





రంగారెడ్డి జిల్లా (జనం రిపోర్టర్ ): శంకర్పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో వెలిసిన 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సోమవారం మున్సిపల్ పరిధి బుల్కాపూర్ వార్డుకు చెందిన శివ భక్తుడు భానూరి కృష్ణ స్వామి వారికి, ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం ఆయన ఆలయానికి పుంగనూరు ఆవును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం భక్తులకు భానూరి కృష్ణ అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్, చైర్మన్ గోపాల్ రెడ్డి, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశం



పెదకాని(జనం రిపోర్టర్ ):. 27.02.2025 న కృష్ణ మరియు గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికలు సందర్భంగా ఈరోజు పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయములో పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో మాజీ నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు గారు మాజీ మిర్చి యార్డ్ చైర్మన్ శ్రీ మన్నవ సుబ్బారావు గారు సమీక్ష సమావేశం నిర్వహించరు. రాబోయే రోజుల్లో జరగబోవు ఎమ్మెల్సీ ఎన్నికల భవిష్యత్ కార్యాచరణ పై ఈ సమావేశంలో నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పెదకాని మండలం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామం నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి పుంగనూరు ఆవును అందజేసిన భక్తుడు భానూరి కృష్ణ







రంగారెడ్డి జిల్లా (జనం రిపోర్టర్ ): శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో వెలిసిన 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సోమవారం మున్సిపల్ పరిధి బుల్కాపూర్ వార్డుకు చెందిన శివ భక్తుడు భానూరి కృష్ణ స్వామి వారికి, ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం ఆయన ఆలయానికి పుంగనూరు ఆవును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం భక్తులకు భానురి కృష్ణ అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్, చైర్మన్ గోపాల్ రెడ్డి, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ



నరసాపురం(జనం రిపోర్టర్ ): మండలం లోని ఎల్ బి చర్లలోని అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వతరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ మీడియంలో బాలుర నుంచి ప్రవేశాలకు ఆన్లైన్లో దరఖాస్తుల ప్రక్రియ జరుగుతున్నట్లు స్కూల్ ప్రిన్సిపల్ నల్లి సాయిబాబు సోమవారం తెలిపారు. 5వ తరగతిలో 80 సీట్లు, ఇంటర్ ఎంపిసి విభాగంలో 40, బైపిసిలో 40 సీట్లు ఉన్నట్లు చెప్పారు. మార్చి 6వ తేదీ వరకూ దరఖాస్తు చేసుకోవచ్చని ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు విద్యార్థి ఆధార్ కార్డు, తల్లిదండ్రుల ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, స్టడీ సర్టిఫికెట్, విద్యార్థి ఫొటో కావాలని తెలిపారు. ప్రవేశాలకు 5వ తరగతి విద్యార్థులకు ఏప్రిల్ ఆరవ తేదీన ఉదయం 10 గంటల నుండి ప్రవేశ పరీక్ష ఉంటుందని అదే రోజు మధ్యాహ్నం రెండు గంటల నుండి ఇంటర్ విద్యార్థులకు పరీక్ష నిర్వహిస్తారన్నారు.మరిన్ని వివరాలకు ప్రిన్సిపల్ 99084 54667, వైస్ ప్రిన్సిపల్ 9490889741 నంబర్లను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## ఆభూమి హక్కులు పూర్తిగా మావే



మొగల్తూరు(జనం రిపోర్టర్ ):పాతపాడు సర్పంచ్ కొప్పాడ లక్ష్మీ తులసి భర్త ఉమామహేశ్వరరావు చేస్తున్న ఆరోపణలో ఎటువంటి వాస్తవం లేదని మల్లాడిదిబ్బకు చెందిన నాగిడి రాము తెలిపారు. ఆదివారం సాయంత్రం కాళీపట్నం గ్రామంలో తన సన్నిహితులు, కుటుంబ సభ్యులతో ఏర్పాటు చేసిన విలేకరుల సామావేశంలో ఆయన మాట్లాడారు. ఉపసర్పంచ్ ఆరోపిస్తున్నట్లుగా 18 ఎకరాల భూమిలో 6ఎకరాలు తన భార్య ద్వారా తనకు సంక్రమించిదన్నారు. ఆ 6. ఎకరాలు భూమిని గతంలో తాను లీజుకు ఇచ్చానని, ఇటీవల కాలంలో తనకు లీజు డబ్బుల సక్రమంగాచెల్లించడంలేదన్నారు. దీంతో తాను తన భూమిని స్వాదీనం చేసుకున్నానని, అంతే తప్ప ఎవరి భూమిలోని షెడ్డును ధ్వసం చేచలేదని, ఏరియేటర్లను తొలగించలేదని తెలిపారు. ఈసమావేశంలో కొపనాతి ప్రభాకరరెడ్డి, నాగిడి భాను, నాగిడి భాష్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## మన్యం బంద్ విజయవంతం కోసం విస్తృత ప్రచారం




ఎటపాక (జనం రిపోర్టర్ ):ఎటపాక :- స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలకు నిరసనగా ఆదివాసీ సంఘాల చేపట్టిన మన్యం బంద్ విజయవంతం కోసం మండలంలో ఆదివాసి గిరిజన సంఘం, సిపిఎం





విస్తృత ప్రచారం చేపట్టాయి. మండల కార్యాలయాలు, గ్రామ సచివాలయాలు, పాఠశాలలకు, దుకాణాలకు, వ్యాపారస్తులకు కరపత్రాలు పంపిణీ చేసి బంద్ కు సహకరించాలని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కార్యదర్శి కాకా అర్జున్, జిల్లా కమిటీ సభ్యులు ఐ వి, మండల కమిటీ సభ్యులు పులుసు బాలకృష్ణ, జి హరి, ఇరపా సత్యం, సోందే రామారావు, సవలం రాము, పొడియం రత్తమ్మ, సీఐటీయూ నాయకులు తోట శ్రీను, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు భీష్మ, సురేష్, ఆసు ప్రసాద్, కాకా వీరయ్య, సోయం పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలాలు ఇవ్వాలంటూ తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడికి సిపిఎం యత్నం

### పోలీసులకు సిపిఎం నాయకులకు మధ్య వాగ్వివాదం తోపులాట ఉదయం నుండి సాయంత్రం వరకు ఆందోళన, వంటావార్పు




అమరచింత వనపర్తి ప్రతినిధి(జనం రిపోర్టర్ ):అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని దుంపాయికుంటలో పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో లబ్ధిదారులు నిర్వహించిన తహసిల్దార్ కార్యాలయ ముట్టడి ఉద్రిక్తతకు దారి తీసింది. గత 25 సంవత్సరాల క్రితం పట్టణంలోని దుంపాయికుంట సర్వే నంబర్ 586 లో అప్పటి ప్రభుత్వం పేదలకు 400 మంది ఇల్లు నిర్మించుకునేందుకు ఇంట్ల స్థలాల కోసం పట్టాలు ఇచ్చింది. ఇప్పటివరకు లబ్ధిదారులకు పొజిషన్ చూపలేదని సిపిఎం నాయకులు లబ్ధిదారులతో కలిసి గత రెండున్నర సంవత్సరాలుగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. పట్టాలిచ్చిన స్థలంలో గుడిసెలు వేసుకొని పొజిషన్ కోసము పోరాటం








నిర్వహిస్తున్నారు. గత రెండు రోజుల క్రితం సిపిఎం ఆధ్వర్యంలో పాత బస్టాండ్ లో రెండు రోజులపాటు లబ్ధిదారులతో కలిసి రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ అధికారులు ఎమ్మెల్యే కలెక్టర్ ఆర్డీవో స్పందించలేదని ఆరోపిస్తూ తహసిల్దార్ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చారు. దీంతో అప్రమత్తమైన ఆత్మకూరు సిఐ అమరచింత, ఆత్మకూరు, మదనపురం ఎస్ఐలతో కార్యాలయం వద్ద కానిస్టేబుల్స్, మహిళా పోలీస్ సిబ్బందితో భారీగా మోహరించారు. కార్యాలయంలోకి రాకుండా భారీకేడ్లను ఏర్పాటు చేశారు. సిపిఎం నాయకులు లబ్ధిదారుతో కలిసి ర్యాలీ నిర్వహిస్తూ కార్యాలయంలోనికి చొచ్చుకు వెళ్లేందుకు సిపిఎం నాయకులు లబ్ధిదారులు ప్రయత్నించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకోవడంతో పోలీసులకు, లబ్ధిదారులకు, సిపిఎం నాయకులకు, మధ్య తోపులాట జరిగి ఉద్రిక్తతకు దారితీసింది. సీఐ శివకుమార్ ఆందోళనకారులతో మాట్లాడుతూ ఐదు మంది ప్రతినిధులను తహసిల్దార్ దగ్గరికి అనుమతి ఇస్తామనడంతో వారు ససేమిరా అన్నారు.పోలీసుల తీరును నిరసిస్తూ లబ్ధిదారులతో కలిసి సిపిఎం జిల్లా మాజీ కార్యదర్శి ఎం డి జబ్బర్ మండల కార్యదర్శి గోపి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మహమూద్ కార్యాలయం వద్ద నిరసనకు దిగారు. ప్రభుత్వానికి పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఇక్కడికి వచ్చి హామీ ఇచ్చేంతవరకు ఆందోళన విరమించే లేదని బయటయించారు. అక్కడే వంటావార్పు చేపట్టారు. సీఐ శివకుమార్ అమరచింత ఆత్మకూర్ ఎస్సైలు సురేష్, నరేందర్, పోలీసు సిబ్బందితో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఆందోళన కార్లు ఎంత ఆవేశ పడ్డప్పటికీని సీఐ శివకుమార్ సమయస్ఫూర్తితో వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి వెంకటేష్ ఆర్ ఎన్ రమేష్ ఎస్ అజయ్ బుచ్చన్న శ్యాంసుందర్ రాఘవేందర్ రాఘవ చంటి తో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అఖిలపక్ష కమిటీ ఏర్పాటు చేసి అర్హులకే ఇండ్లు ఇస్తాంఆందోళనకారులతో మాట్లాడిన మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి

### ఎమ్మెల్యే హామీతో ఆందోళన విరమించిన సిపిఎం నాయకులు



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని దుంపాయకుంటలో అర్హులను ఎంపిక చేసి వారం రోజుల్లోగా సమస్యను పరిష్కరిస్తామని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి సిపిఎం నాయకులకు హామీ ఇచ్చారు. దుంపాయి కుంటలో పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలకు పొజిషన్ చూపాలని సోమవారం సిపిఎం నాయకులు లబ్ధిదారులతో కలిసి తాసిల్దార్ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న వారితో ఎమ్మెల్యే మాట్లాడారు. దుబాయి కుంట సమస్య గత 25 సంవత్సరాల నుండి తనకు తెలుసు అన్నారు. తాను ఎమ్మెల్యే అయిన తర్వాత ఈ సమస్యలు జబ్బార్, మహమూద్, గోపీ పలుమార్లు తమ దృష్టికి తెచ్చారని తెలిపారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రభుత్వ అధికారులకు తీరిక లేదని ఇది ఇది సిపిఎం నాయకులు లబ్ధిదారులు అర్థం చేసుకోవాలన్నారు. దుంపాయి కుంటలో నిజమైన లబ్ధిదారులకు అఖిలపక్ష పార్టీల కమిటీ వేసి తాను కూడా అందులో సభ్యులుగా ఉండి నిజమైన లబ్ధిదారులకు ఫ్లాట్లు ఇద్దామని వారితో అన్నారు. కలెక్టర్ తో తాను స్వయంగా మాట్లాడుతానని హామీ ఇచ్చారు. అక్కడే ఉన్న తహసిల్దార్ రవికుమార్ తో ఎమ్మెల్యే మాట్లాడారు. అక్కడ ఉన్న ప్రభుత్వ స్థలం చుట్టూ ఫినిషింగ్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ తహసిల్దార్ ను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆమెతో సిపిఎం నాయకులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మాజీ జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్ మహమూద్ జిఎస్ గోపి అజయ్ బుచ్చన్న వెంకటేష్ రమేష్ శ్యాంసుందర్ తో పాటు సిపిఎం కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## భారతీయ దళిత సాహిత్య అకాడమీ సావిత్రిబాయి పూలే ఫెలోషిప్ అవార్డుకు ఎంపికైనా కంకణాల మౌనిక రాజు....



రామగుండం (జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 10. భారతీయ దళిత సాహిత్య అకాడమీ సావిత్రిబాయి పూలే ఫెలోషిప్ అవార్డుకు ఎంపికైనా శుభసందర్భంగా,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ 7వ. డివిజన్ నాయకులు కంకణాల మౌనిక రాజు లకు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ పసుల రామ్మూర్తి,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు దేవి లక్ష్మి నర్సయ్య, రామగుండం సీనియర్ కాంగ్రెస్ నా యకులు మదరాబోయిన రవికుమార్,వీరబోయిన రవి యాదవ్ ల ఆధ్వర్యంలో సన్మానం చేసి, వారికి హృదయాపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.వారు మాట్లాడుతూ.. కంకణాల మౌనిక రాజు లు చేసే సేవా కార్యక్రమాలను గుర్తించి వారికి అవార్డు కు ఎంపిక చేయడం జరిగింది అని డాక్టర్ పసుల రామ్మూర్తి తెలిపారు.పలువురు మాట్లాడుతూ కంకణాల మౌనిక రాజు లు రాజకీయంగా, సేవా కార్యక్రమాలలో



ముందు ఉంటారని వారిని గుర్తించి అవార్డు ఇవ్వడం చాలా సంతోషకరమని, వారు రాజకీయంగా సేవా కార్యక్రమాలలో మరింత ఉత్సాహంగా ఉండాలని,రాబోయే రోజుల్లో మంచి పదవులో ఉండాలని కార్పొరేటర్ గా గెలువాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో 7వ. డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధం వసంత-రవికుమార్, బండోజు సాయి కుమార్-పద్మావతి, ఆరీఫ్, విశాల్ ఠాకూర్,ఏనుగుల మల్లయ్య, వెంకట్ స్వామి,ఓదెలు, మహేష్,6వ. డివిజన్ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, రామగుండం కాంగ్రెస్ పార్టీ నాయకులు యాద వెంకటరమణ, మీసా కృష్ణా, చారి,పవన్,తదితరులు పాల్గొనడం జరిగింది.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మార్షల్ దుర్గం నగేష్....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం: ఫిబ్రవరి 10. తెలంగాణ మలిదశ ఉద్యమకారులు, భారత్ బచావో వ్యవస్థాపకులు జనగామ జిల్లాకు చెందిన గాదె ఇన్నయ్య- పుష్పలత దంపతుల కుమార్తె శ్వేతా రెడ్డి కి పెద్దపల్లి జిల్లా ఆరెంద గ్రామానికి చెందిన పర్తిరెడ్డి భారతి- రాజి రెడ్డి(లెట్ ) దంపతుల కుమారుడు సురేష్ రెడ్డి లకు అరెంద గ్రామంలో ఆదివారం రాత్రి నిర్వహించిన, వివాహ రిసెప్షన్ వేడుకలకు సమతా సైనిక రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ తమ సభ్యులతో కలిసి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నూతన దంపతులు ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, పిల్లాపాపలతో సుఖ సంతోషాలతో పదికాలాలపాటు చల్లగా వర్ధిల్లాలని, వారి దాంపత్య జీవితం ఆదర్శవంతంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పేగ భూమయ్య, దుర్గం విశ్వనాథ్, కుమ్మరి యువరాజ్, చందనగిరి శివప్రసాద్, కోట మహేష్, జనగాం రామస్వామి, ఆరెంద నేతకాని సంఘం గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మిలీనియం బాప్టిస్ట్ చర్చి పాస్టర్ జి.రత్నశేఖర్ కు డాక్టరేట్ ప్రధానం




పెదకాకాని (జనం రిపోర్టర్ ): దేవుని సేవలో 20 సంవత్సరాలు సుదీర్ఘ ప్రయాణంలో నమ్మకంగా సేవ చేస్తూన్న జి.రత్నశేఖర్ కు అమెరికన్ బాప్టిస్ట్ ఫారెన్ మిషన్ సొసైటీ (312/1970) డాక్టరేట్ ప్రధానం చేసింది . ఈ సందర్భంగా నంబూరు వి.బి.నగర్ మిలీనియం బాప్టిస్ట్ చర్చి సంఘం ఏర్పాటు చేసిన సన్మాన సభలో సంఘపెద్దలు మాట్లాడుతూ సంఘ కాపరిగా నిస్వార్థంగా సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ సేవ చేస్తున్న వారి సంఘ కాపరికి డాక్టరేట్ ప్రధానం చేయడం వారికి ఆనందంగా ఉందని తెలిపారు, ఈ కార్యక్రమంలో యవ్వనస్తులు, సంఘ పెద్దలు కలిసి వారిని ఘనంగా సన్మానించారు, సంఘపెద్దలు యన్. రాజేంద్ర, యన్ .రూబేను, కె.శామ్యేల్, బి.బెంజిమెన్, యన్.సురేష్ మరియు సంఘస్థులు తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



అమరచింత వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ):అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారెంటీలు అందించే బాధ్యత తనదని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం ఆయన అపరిచింత తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 13 చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిని చెప్పుకునే అలవాటు లేకపోవడం మాకు పెద్ద మైనస్ అని అన్నారు. అధికారంలోకి వచ్చిన 13 నెలల్లో ఫ్రీ బస్సు ఉచిత కరెంటు రైతు రుణమాఫీ రైతు భరోసా బోనస్ వంటి సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని అన్నారు. తన ఎమ్మెల్యే అయిన 13 నెలల కాలంలో ఐదు సార్లు కళ్యాణ లక్ష్మి చెక్కు పంపిణీ కార్యక్రమాన్ని అమరచింతలో చేపట్టామని తెలిపారు. మూడు నెలలకు ఒకసారి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్నామని ఇది తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అని ఎమ్మెల్యే అన్నారు. రైతు భరోసా నిధులు ఎకరా రెండెకరాలు మూడెకరాల వారీగా రైతుల ఖాతాలో డబ్బులు ప్రభుత్వం జమ చేస్తున్న అని తెలిపారు. ఇచ్చిన ప్రతి గ్యారెంటీనీ అమలు చేసి చూపించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవికుమార్ టిటిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కల్లుగీత డిపార్ట్మెంట్ చైర్మన్ నాగరాజుగౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబుఖాన్ పోలీసు చంద్రశేఖర్ రెడ్డి మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు అరుణకుమార్ మాజీ ఎంపిటిసిలు మహంకాళి శ్రీనివాసులు తిరుమలేష్ పోసిరి గారి విష్ణు ఏకే వెంకటేశ్వర్ రెడ్డి మొగిలి గంగాధర్ గౌడ్ జగన్ మోహన్ దాసు తో పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నామినేషన్ కి ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లిన కూటమి పార్టీల శ్రేణులు



రాజవొమ్మంగి, రంపచోడవరం ఫిబ్రవరి 10జనం రిపోర్టర్:ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ పేరాబత్తుల రాజశేఖరం ఏలూరు కలెక్టరేట్ లో నామినేషన్ దాఖలు చేస్తున్న నేపథ్యంలో ఈ నామినేషన్ కార్యక్రమానికి రంపచోడవరం నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ ఆధ్వర్యంలో రంపచోడవరం నియోజకవర్గం నుంచి ఏలూరు వరకు భారీ ర్యాలీగా తరలి వెళ్ళిన ఎన్డీయే కూటమి పార్టీల శ్రేణులు ఏలూరు జిల్లా టీడీపీ కార్యాలయం నుండి కూటమి నాయకులు, కార్యకర్తలు,అభిమానులతో భారీ ఊరేగింపు తో ఏలూరు కలెక్టర్ కార్యాలయానికి తరలి వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చిన్నం బాబురమేష్ ఎన్డీయే కూటమి పార్టీల పలు మండలాల అధ్యక్షులు,కార్యదర్శులు,మండల, నియోజకవర్గ, జిల్లా,రాష్ట్ర స్థాయి,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## కేటీఆర్ కు దమ్ముంటే ధైర్యం ఉంటే కొడంగల్ లో ఒక జడ్పీటీసీ లేదా ఎంపీపీ గెలవాలి.. !!

### రాజీనామా కు మా నాయకుడు రేవంత్ రెడ్డి అవసరం లేదు.. నేను సిద్ధంగా ఉన్న.. అని సవాల్ చేసిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి :పరిగి (జనం రిపోర్టర్ ):గతంలో నేను కేటీఆర్, హరీష్ రావు కు అసెంబ్లీలోనే రాజీనామా సవాల్ విసిరాను.. రాజీనామా పైన కేటీఆర్, హరీష్ రావు ఇప్పటి వరకు స్పందించలేదు.. కేటీఆర్ కు దమ్ము, ధైర్యం ఉంటే సిరిసిల్ల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి... కేకే మహేందర్ రెడ్డిని కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబెట్టి గెలిపించుకుంటాం...ఆరిపోయే దీపం లా కేటీఆర్ మాట్లాడుతున్నారు..జైలుకు పోతామన్న భయంతోనే ఊక దంపుడు ఉపన్యాసాలు చేస్తున్నాడు...హైదరాబాద్ నుంచి మనుషులను తీసుకెళ్లి దారి పొడువునా కేటీఆర్ షో చేస్తున్నాడు.. పగటి వేషగాడి లా కేటీఆర్ మాటలున్నాయి.. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ నాడు కొడంగల్ ను పట్టించుకోలేదు..లక్ష రూపాయల రుణమాఫీ కూడా సరిగా చేయకుండా రైతులను దగా చేశారు.. కొడంగల్ యువతకు ఉపాధి కల్పించడం కోసం పారిశ్రామిక వాడ ఏర్పాటు చేస్తుంటే బీఆర్ఎస్ దుష్ప్రచారం చేసింది...కలెక్టర్ ను చంపించడానికి సురేష్ అనే వ్యక్తితో ప్రయత్నం చేయించారు.. పారిశ్రామిక వాడ కోసం భూములు ఇవ్వడానికి రైతులు స్వచ్ఛందంగా లేఖలు ఇస్తున్నారు..భూములు ఇచ్చిన రైతులకు ఎకరానికి 20 లక్షల రూపాయల పరిహారం చెల్లిస్తున్నాం.. అసైన్డ్ భూములకు కూడా ఎకరానికి 20 లక్షల రూపాయల పరిహారం ఇస్తున్నాం...ప్రతి రైతు కు అభివృద్ధి చేసిన 150 గజాల ప్లాట్ ఇస్తున్నాం.. దీని వల్ల 15 లక్షలు భూములు ఇస్తున్న వారికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాం.. కుటుంబానికో ఉద్యోగం ఇస్తున్నాం.. కొడంగల్ కు ఇప్పటికే మెడికల్ కాలేజ్ మంజూరు అయింది.. ఇంజనీరింగ్ కాలేజ్ ఏర్పాటు చేశాం...అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ఏర్పాటు చేశాం.. కొడంగల్ అభివృద్ధి కోసం 6,128 కోట్ల రూపాయలను కేటాయించాం.. కొడంగల్ లో మా రేవంత్ రెడ్డిని ఓడించడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో అనేక శిలాఫలకాలు వేసి వదిలేసింది.. బీఆర్ఎస్ హయాంలో మా జిల్లాలో ఒక డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదు.. ఒక రేషన్ కార్డు ఇవ్వలేదు.. 45 వేల కోట్లతో ఒకే రోజు నాలుగు పథకాలను మా ప్రభుత్వం తీసుకువచ్చింది.. కేటీఆర్ ఎప్పుడు జైలుకు పోతాడో తెలియదు.. కేటీఆర్ చెల్లెలు ఇప్పటికే తీహార్ జైలుకు పోయి వచ్చింది.. కేటీఆర్ పైన ఏసీబీ, ఈడీ విచారణ జరుగుతోంది... కేటీఆర్ అబద్దాల పుట్ట....మా సీఎం రేవంత్ రెడ్డి పైన మాట్లాడే నైతిక అర్హత కేటీఆర్ కు లేదు..నానియెజకవర్గంలో రుణమాఫీ పైన నేను ఛాలెంజ్ చేస్తే కేటీఆర్ నోరు మెదపలేదు..

## కమిషనరేట్ పరిధిలోని ప్రతి పోలీస్ స్టేషన్‌లో సైబర్ వారియర్....

### సైబర్ వారియర్ తో.... సైబర్ నేరాల కట్టడిపై ప్రత్యేక దృష్టి....

### రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్...

రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 10. సైబర్ నేరాల కట్టడిపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ( టీఎస్‌సీఎస్‌బీ) ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ లో ప్రత్యేక దృష్టి సారించడం జరిగింది. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రతి పోలీసు స్టేషన్‌లో ఉన్న సైబర్ వారియర్ సిబ్బంది కి పోలీసుస్టేషన్లలో నమోదయ్యే సైబర్ నేరాల దర్యాప్తును తీసుకోవాల్సిన చర్యలు పై, క్రోసిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తూ సిపి దిశా నిర్దేశం చేయడం జరిగింది . ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... అనుకోని రీతిలో సైబర్ నేరానికి గురైతే ఖంగారు పడకుండా ఒక్క ఫోన్ కాల్ చేస్తే చాలు. “సైబర్ వారియర్” అందుబాటులోకి వస్తారు. సైబర్ వారియర్స్ 1930 ఫోన్‌లో ఫిర్యాదులను స్వీకరించడం, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్లో నేరాన్ని నివేదించడం, అనుమానిత ఐడెంటిఫైయర్‌లను విశ్లేషించడం, అలాగే సోషల్ మీడియా, ఆన్‌లైన్ ఆర్థిక మోసాలపై దర్యాప్తు చేయడం వంటి వాటిపై వారికి శిక్షణ, అవగాహనా కల్పించడం జరిగిందని పోలీస్ స్టేషన్, టీఎస్‌సీఎస్‌బీ మధ్య సైబర్ వారియర్లు సమన్వయ కర్తలుగా పని చేస్తారని సీపీ తెలిపారు. శిక్షణ పొందిన వారు విధులు నిర్వహించే పోలీస్ స్టేషన్లలో నమోదయ్యే సైబర్ నేరాల విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉంటారని అన్నారు.సైబర్ వారియర్స్ కి ప్రత్యేకంగా ఒక సెల్ ఫోన్, సిమ్ కార్డ్ ను అందజేశారు. ప్రజలు సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 ఫోన్ నెంబర్ కు, ఎన్సీఆర్పీ పోర్టల్లో గాని, దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని సూచించారు. సైబర్ నేరం ద్వారా మోసపోయిన డబ్బును త్వరగా ఇప్పించే విధంగా నూతన పద్ధతిపై సైబర్ వారియర్స్ కు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఇది వరకే సైబర్ నేరగాళ్ల ద్వారా మోసపోయిన వ్యక్తులు ఎవరన్నా ఉంటే వారి డబ్బు బ్యాంకులో ఫ్రీజ్ అయి ఉన్నట్లయితే వీలైనంత త్వరగా డబ్బులు తిరిగి వచ్చే విధంగా కృషి చేస్తారని అన్నారు. సైబర్ నేరగాళ్ల వలలో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమని మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిపారు. ఏ పోలీసు అధికారి నేరుగా వాట్సాప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులు అని చేసేకాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో వెంటనే సమాచారం ఇవ్వాలని సీపీ సూచించారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్ల బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీ, అందుబాటులోకి వచ్చిన ఏఐ టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారని, అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణం 1930లో ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సైబర్ క్రైమ్ సిబ్బంది చిరంజీవి, నరేష్, కోటేష్, సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

## మాల మహానాడు యువజన సంఘం జాతీయ నాయకులు మగ్గిడి దీపక్ ఆధ్వర్యంలో.. ఘనంగా పెద్దపల్లి ఎంపి గడ్డం వంశికృష్ణ జన్మదిన వేడుకలు....




రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 10. పెద్దపల్లి ఎంపి గడ్డం వంశి కృష్ణ జన్మదినం సందర్భంగా అమ్మ పరివార్ ఆశ్రమం లో ఘనంగా పుట్టినరోజు వేడుకలు మాల మహానాడు ఆధ్వర్యంలో జరిగాయి.మాల మహానాడు యువజన సంఘం జాతీయ నాయకులు మగ్గిడి దీపక్ అధ్యక్షణ జరిగిన ఈ కార్యక్రమంలో గుమ్మడి కుమార స్వామి ముఖ్య అతిథిగా పాల్గొని, ఎంపి గడ్డం వంశి కృష్ణ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, కాక కుటుంబం దేశానికి, తెలంగాణకు చేసిన సేవా గుర్తుచేసారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులతో పాటు రాజు పాల్గొన్నారు.

## ఇరుగ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 10 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జడ్డంగి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలోని లో దొడ్డి,పాకవెల్తి గ్రామాల్లో సోమవారం ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో 41మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో సిబ్బంది మాట్లాడుతూ వ్యాధులు నివారణ చర్యల్లో భాగంగా దోమ తెరలు వాడాలని తెలిపారు ఇంటి చుట్టుపక్కల నీటి నిల్వలు లేకుండా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది డాక్టర్ నాగార్జున, భవానీ, లక్ష్మీ,రమణ,శ్రీనివాస్,శివ కనకరాజు,ఎఎన్ఎంలు అంగన్వాడీలు,ఆశాలు తదితరులు పాల్గొన్నారు

# టీనేజ్ ప్రెగ్నెన్సీలు నిర్మూలించే బాధ్యత మనందరిపై ఉంది. పిఓ కట్టా సింహాచలం

రాజవొమ్మంగి,రంపచోడవరం,(జనం రిపోర్టర్ ):ఏజెన్సీ లో టీనేజీల ప్రెగ్నెన్సీ లు నిర్మూలించే బాధ్యత మనందరిపై ఉందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. సోమవారం సాయంకాలం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్లో ఏజెన్సీ డీఈవోతో, ఐసిడిఎస్ సిడిపిఓ లతో, అడిషనల్ డీఎంహెచ్ఓ తో, మండల విద్యాశాఖ అధికారులతో, అంగన్వాడి సూపర్వైజర్లతో పోలీస్ అధికారులతో టీనేజీ ప్రెగ్నెన్సీలు నిర్మూలించే విధంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్. కల్పశ్రీ, రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ లోను ప్రతి గ్రామంలో టీనేజీ ప్రెగ్నెన్సీలపై అందరికీ అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని సెలవుల్లో బాలికలు ఇండ్లకు వెళ్ళినప్పుడు టీనేజ్ ప్రెగ్నెన్సీ గురించి బాలికల తల్లిదండ్రులకు, ఆయా గ్రామాలకు చెందిన బాలికలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. టీనేజీ ప్రెగ్నెన్సీలు జరగకుండా అమ్మాయిలకు మహిళ టీచర్లు, అబ్బాయిలకు జెంట్స్ టీచర్లు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. 18 సంవత్సరాల లోపు బడి బయట ఉన్న బడి ఈడు పిల్లలను గుర్తించి వారి జాబితా తయారుచేసి సమర్పించాలని అదేవిధంగా స్కూల్లో జాయిన్ చేయుటకు తగు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ఏజెన్సీలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మంచి క్వాలిటీ విద్య అందించే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఏజెన్సీలోని బాల బాలికలకు విద్య పై దృష్టి పెట్టే విధంగా ఎక్కడికక్కడ అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్. కల్పశ్రీ మాట్లాడుతూ మండల స్థాయిలో, గ్రామస్థాయిలో టీనేజీ ప్రెగ్నెన్సీలు జరగకుండా అన్ని గ్రామాలలో అంగన్వాడి అధికారులు, విద్యాశాఖ అధికారులు, పోలీస్ శాఖలు అందరూ కలిసి ఎక్కడికక్కడ అవగాహన కల్పించే బాధ్యత అందరిపై ఉందని ఆమె అన్నారు. అంగన్వాడి కేంద్రల పరిధిలో 18 సంవత్సరాల లోపు బాలికలు ఎంతమంది ఉన్నది ముందుగా తెలుసుకోవాలని ఆమె అన్నారు. ఎక్కడైనా టీనేజీ ప్రెగ్నెన్సీలు ఉన్న ఎడల వెంటనే తెలియపరచాలని ఆమె అన్నారు. టీనేజీ ప్రెగ్నెన్సీ వలన గర్భం దాల్చిన బాలికలు రానున్న రోజుల్లో ఆరోగ్యపరంగా చాలా ఇబ్బంది పడతారని అదేవిధంగా చట్ట రిత్య నేరమని అన్నారు. రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ మాట్లాడుతూ ఏజెన్సీలో ఎక్కడైనా టీనేజీ ప్రెగ్నెన్సీలు ఉన్న ఎడల మా దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. ఏజెన్సీలో బాల్యవివాహాలు ఎక్కడైనా జరిగిన ఎడల తెలిసిన యెడల మా దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిపించిన అదేవిధంగా ప్రోత్సహించిన అటువంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఎక్కడైనా ఆకతాయిలు అమ్మాయిలకు ఇబ్బంది పెట్టిన ఫోక్సో చట్టం ప్రకారం శిక్ష అర్హులవుతారని ఆయన అన్నారు. ఏజెన్సీలో టీనేజీ ప్రెగ్నెన్సీలపై అదేవిధంగా బాల్య వివాహాలపై అన్ని గ్రామాలలో ప్రత్యేక నిగా పెట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏజెన్సీ డీఈవో వై.మల్లేశ్వరరావు. అడిషనల్ డిఎంహెచ్వో జి. శిరీష, సిడిపివోలు సంధ్యారాణి, లక్ష్మి, దేవమణి, మండల విద్యాశాఖ అధికారులు రామకృష్ణ, బాపన్న దొర, తాత అబ్బాయి దొర,ముత్యాలరావు, వై. వెంకన్న, పి.శ్రీనివాసరావు, టి. సూరారెడ్డి , పోలీస్ అధికారులు, అంగన్వాడి సూపర్వైజర్లు, పీటర్,ఎన్జీవోస్ తదితరులు పాల్గొన్నారు.

# అనుముల అన్నదమ్ముల కోసం, అదానీ కోసం, అల్లుడి కోసమే కొడంగల్ నియోజకవర్గంలో సంవత్సరం నుంచి కురుక్షేత్ర యుద్ధాన్ని తలపించేలా రేవంత్ రెడ్డి అరాచకాలు చేస్తున్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : కొడంగల్ (జనం రిపోర్టర్ ): తన మనుషులకు వేల కోట్ల రూపాయల విలువైన భూములను దోచిపెట్టడానికే లగచర్ల రైతులపై అక్రమకేసులు బనాయించారని విమర్శించారు ఇవాళ కొడంగల్‌లో జరిగిన రైతు మహాధర్నాలో పాల్గొన్న కేటీఆర్, అల్లుడికి కట్నం కింద ఇవ్వడానికే లగచర్ల భూములకు రేవంత్ సూటి పెట్టిండన్నారుఎన్నికల ప్రచారంలో చెప్పినట్టుగా హామీలను అమలుచేస్తున్నానని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి, దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పట్నం నరేందర్ రెడ్డిపై పోటీ చేస్తే కొడంగల్ ప్రజలే తీర్పు చెబుతారన్నారు50 వేల మెజార్టీకి ఒక్క ఓటు తగ్గినా తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని కేటీఆర్ ఛాలెంజ్ చేశారుకొడంగల్ నియోజకవర్గంలోని కోస్గిలో నిర్వహించిన రైతు మహాధర్నాలో కేటీఆర్ కామెంట్స్ కౌరవరాజు దుర్యోధనుడు లాగా సంవత్సర కాలంగా అరాచకాలు చేస్తున్న రేవంత్ రెడ్డికి ఎదురొడ్డి కొడంగల్ ఆడబిడ్డలు అన్నదమ్ములు పోరాడుతున్నారుసంవత్సర కాలంగా లగచర్ల, కొడంగల్‌లో కురుక్షేత్ర యుద్ధం నడుస్తుంది14 నెలల పదవీకాలంలో రైతులు, మహిళలు, వృద్ధులు, యువత కోసం రేవంత్ రెడ్డి ఒక పని కూడా చేయలేదు అనుముల అన్నదమ్ముల కోసం,అల్లుడి కోసం, ఆదానికోసం, బామ్మర్దుల కోసం, ఆయన కుటుంబ సభ్యులకు వందల వేల కోట్లు దోచిపెట్టడానికి కొడంగల్ భూములు ధారాదత్తం చేయడానికి రేవంత్ రెడ్డి బ్రహ్మాండంగా పనిచేస్తున్నాడుకొడంగల్ నియోజకవర్గంలో తొండలు కూడా గుడ్లు పెట్టవని రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్పిండు. కానీ ఎక్కడ చూసినా పచ్చని పంట పొలాలతో కొడంగల్ నియోజకవర్గం



కళకళలాడుతుందిఅల్లునికి కట్నం కింద లగచర్ల భూములు ఇవ్వడానికి రేవంత్ రెడ్డి సూటి పెట్టిండులంబాడి ఆడబిడ్డలు గడప దాటి బయటకు రారు అలాంటి వాళ్లను ఢిల్లీ వెళ్లి న్యాయం కోసం అడిగేలా రేవంత్ రెడ్డి దుర్మార్గంగా వ్యవహరించాడుఅదానీ కంపెనీకి, అల్లుడి ఫార్మ కంపెనీకి భూములు గుంజుకోవడానికి రేవంత్ ప్రభుత్వం కుట్రలు చేస్తుంది ఎకరం 60-70 లక్షలు విలువ చేసే భూములకు 10 లక్షలు పరిహారం ఇవ్వడం ఏంటని అడిగినందుకు లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు బనాయించారుకాంగ్రెస్, బీజేపీ నాయకులను వదిలేసి కేవలం బీఆర్ఎస్ నేతలపైనే అక్రమంగా రేవంత్ ప్రభుత్వం కేసులు పెట్టిందికొడంగల్ రైతుల కోసం పట్నం నరేందర్ రెడ్డి జైలుకు పోయిండుఅర్ధరాత్రి పోలీసులను ఊరు మీదికి పంపి లంబాడి ఆడబిడ్డలను రేవంత్ రెడ్డి అవమానించాడులగచర్ల జ్యోతి శివంగిలాగా ఢిల్లీలో లడాయి చేసిందిబంజారా ఆడబిడ్డల పోరాటంతోనే లగచర్ల రైతులకు న్యాయం జరిగిందితన బిడ్డకు పేరు పెట్టమని జ్యోతి అడగడంతో.. భూ పోరాటంలో పుట్టింది కాబట్టి ఆమెకు భూమి పేరు పెట్టానుకొడంగల్ రైతుల భూ పోరాటానికి బీఆర్ఎస్ అండగా నిలబడిందివచ్చే ఎన్నికల్లో కొడంగల్ ఆడబిడ్డలు రేవంత్ రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడిస్తారుఎప్పుడు ఎన్నిక వచ్చిన కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని కొడంగల్‌తో పాటు తెలంగాణ మొత్తం ఎదురుచూస్తుందిఅన్ని హామీలు అమలు చేస్తున్నా అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డికి దమ్ముంటే కొడంగల్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలిపట్నం నరేందర్ రెడ్డి ప్రచారం కూడా చేయడు ఇంట్లోనే ఉంటాడు.. అయినా సరే ఆయనకు 50 వేల మెజారిటీకి ఒక్క ఓటు తక్కువ వచ్చిన నేను రాజకీయ సన్యాసం తీసుకుంటాఅడ్డి మారి గుడ్డి దెబ్బలాగా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడురేషం లేని బతుకు రేవంత్ రెడ్డిదిలంకె బిందెలు ఉన్నాయి అనుకుని అడ్డమైన హామీలు ఇచ్చానని రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడురైతు రుణమాఫీకి ఇచ్చే నిధుల విషయంలోనూ రేవంత్ ప్రభుత్వం గోల్మాల్ చేసింది మొత్తం రుణమాఫీకి 49,500 కోట్ల రూపాయలు అవసరమైతే కేవలం రూ. 11 వేల కోట్లు మాత్రమే ఇచ్చి ప్రభుత్వం గప్పాలు కొట్టుకుంటుంది. చారాన మందం కూడా రుణమాఫీ కాలేదుతులం బంగారం ఇయ్యలేదు. స్కూటీ లేదు



రుణమాఫీ చెయ్యలేదు కేసీఆర్ 12 సార్లు రైతుబంధు ఇచ్చిండు. 73,000 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో కేసీఆర్ గారు వేశారుమొన్నటి అసెంబ్లీ ఎన్నికల ముందు కూడా రైతుబంధు కోసం రూ. 7,600 కోట్ల రూపాయలను జమచేసి కేసీఆర్ పెట్టారురైతుబంధును వేయనీయద్దని ఎలక్షన్ కమీషన్‌కు ఫిర్యాదు చేయడంతో బడే భాయ్ మోడీ, ఛోటే బాయ్ రేవంత్ చెప్పిండని రైతుబంధు వేయకుండా ఆపిండూర్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు వేయించుకోవడానికి నాలుగు నెలలు ఆపి రైతుబంధు పేరిట నోట్లు రైతుల ఖాతాల్లో రేవంత్ రెడ్డి వేసిండుతెలంగాణ రైతులకు ఎకరానికి రూ. 17,500 రేవంత్ రెడ్డి బాకీ ఉన్నాడురాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు అయిపోయాయి అంటే రేవంత్ రెడ్డి రైతుబంధు వెయ్యడు రైతు భరోసా కింద రూ. 15,000 ఇస్తానని రూ. 12,000 ఇస్తున్న రేవంత్ రెడ్డి మీద చీటింగ్ కేసు పెట్టాలిపట్నం నరేందర్ రెడ్డి రైతుల కోసం, బంజారా అన్నదమ్ముల కోసం జైలుకు పోతే రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యేలను కొంటూ 50 లక్షల రూపాయలతో అడ్డంగా దొరికిండు నేను చెప్పే మాటలు నిజం కాదు అని నిరూపించాలనుకుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రేవంత్ రెడ్డి మళ్ళీ ఎన్నికలకు పోవాలిరేవంత్ రెడ్డి పై పట్నం నరేందర్ రెడ్డి పోటీ చేస్తారు. ఎవరు గెలుస్తారో కొడంగల్ ప్రజలే నిర్ణయిస్తారునాయి బ్రాహ్మణులు, రజకులకు కేసీఆర్ గారు 200 యూనిట్ల కరెంటును ఉచితంగా ఇచ్చారు. కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి వాళ్లను డబ్బులు కట్టమని వేధిస్తున్నాడు. వాళ్లంతా కేసీఆర్ గారిని కలిసి మొరపెట్టుకుంటున్నారురుణమాఫీ 100కు 100% జరిగిందని ఏ ఊర్లోనైనా రైతులు చెప్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని నేను రేవంత్ రెడ్డికి చాలెంజ్ చేశానుకల్వకుర్తి పక్కన వెల్దండలో తనకున్న సొంత భూముల్లో రేవంత్ రెడ్డి ఫార్మా కంపెనీలు పెట్టాలి ప్రభుత్వం ఇచ్చే 20 లక్షలకు బీఆర్ఎస్ పార్టీ తరఫున ఇంకో ఐదు లక్షలు కలిపి ఇస్తాము వాటిని తీసుకొని రేవంత్ రెడ్డి తన సొంత భూముల్లో ఫార్మా కంపెనీని పెట్టాలిఅదానీ కోసం, అనుముల అన్నదమ్ముల కోసం కొడంగల్‌ను ఇష్టం వచ్చినట్టు వాడుకుంటానంటే ఒప్పుకునేది లేదనీ అయ్య, మీ తాత జాగిరి కాదు. కేసీఆర్ ఉన్నంతకాలం తెలంగాణ ప్రజలకు అన్యాయం జరిగితే గద్దల్లా వాలి పోరాడుతాం దామరగిద్ద తండా రైతుల కోసం కూడా పోరాడుతాంరూ. 4350 కోట్లతో కొడంగల్‌కు నీళ్లు తెస్తానని రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడు కానీ కాంట్రాక్టర్లకు ఆయన మనుషులకు కమిషన్ ఇవ్వడానికి తప్ప కొడంగల్ ప్రజల కోసం అయితే కాదు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో 1,53,000 ఎకరాలకు నీళ్లు ఇచ్చే సౌలత్‌ని కేసీఆర్ 90% పూర్తి చేశారు.. 10% పనులు పూర్తయితే ప్రజలకు నీళ్లు వస్తాయి అని కేటీఆర్ అన్నారు.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం

# ఎందుకీ కక్ష-- వివక్ష?

## (విశ్లేషణ)

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి జరగబోయే ఎన్నికల పట్ల ఆసక్తి తప్ప, మొత్తం దేశాన్ని సమగ్రాభివృద్ధి వైపు తీసుకెళ్లాలనే ఆలోచనలు ఉన్నట్లు కనిపించడం లేదు. బిజెపి, బిజెపి భాగస్వామ్య ప్రభుత్వాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలు మినహా మిగిలిన రాష్ట్రాలను గురించి పట్టించుకోవడం లేదు. పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో మరోసారి తెలంగాణ పట్ల తమ నిర్లిప్తతను, విద్రోహ వైఖరితోపాటు తెలంగాణ పట్ల సవతి తల్లి ప్రేమను ప్రదర్శించారు. లోక్‌సభలో రూ. 50 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేళపెట్టగా, దేశ స్థూల జాతీయోత్పత్తిలో 5 శాతానికి మించి సమకూరుస్తున్న తెలంగాణకు ప్రత్యేకంగా ఎటువంటి కేటాయింపులు జరపకుండా మొండిచేయి చూపారు. రాష్ట్రానికి ఒక్క ప్రాజెక్టునుగానీ, కార్యక్రమాన్నిగానీ ప్రకటించలేదు. విభజన చట్టం హామీల మేరకు రావాల్సిన ప్రాజెక్టులకు సైతం ఒక్క నయాపైసా నిధులను కూడా కేటాయించలేదు. బడ్జెట్లో ఈసారైనా రాష్ట్రానికి అదనపు నిధులు దక్కుతాయని, తగిన తోడ్పాటు లభిస్తుందని తెలంగాణ ప్రజలు ఆశలు నిరాశగానే మిగిలింది. రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన కేంద్ర పన్నుల్లో వాటా, ఇతర నిధులు మినహా అదనంగా ఏమీ కేటాయించలేదు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పలు ప్రాజెక్టులకు కేంద్రం నిధులు కేటాయిస్తుందన్న విశ్వాసంతో ఎదురు చూసిన రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచినట్లయింది. విభజన చట్టంలోని పెండింగ్ హామీలతో పాటు కొత్త ప్రాజెక్టులకు తగిన నిధులు ఇస్తారని పెట్టుకున్న ఆశలు నిరాశగా మిగిలాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని 'పెద్దన్న' అంటూ గౌరవించి, పలు పర్యాయాలు ఢిల్లీ వెళ్లి ఆయననే కాకుండా, పలువురు కేంద్ర మంత్రులను సైతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కలిసి తెలంగాణ అవసరాల గురించి వివరించినా బడ్జెట్‌లో ఎటువంటి స్పందన కనిపించలేదు. కేంద్ర బడ్జెట్ నేపథ్యంలో రూ.1.63 లక్షల కోట్ల ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం పంపింది. వాటిల్లో ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం తెలంగాణ ప్రజల పట్ల వివక్ష చూపడమే అవుతుంది.తెలంగాణ నుండి నరేంద్ర మోడీ ప్రభుత్వంలో ఇద్దరు మంత్రులు ఉన్నారు. ఇక్కడి నుండి ఎన్నికైన ఎనిమిది మంది లోక్‌సభ సభ్యులు ఉన్నారు. ఇతర రాష్ట్రాల నుండి రాజ్యసభకు ఎన్నికైన తెలంగాణకు చెందిన ఇద్దరు సభ్యులు ఉన్నారు. వారెవ్వరూ కూడా కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్ర ప్రయోజనాల గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు. పైగా, ఇప్పుడు రాష్ట్రానికి అన్యాయం జరిగింది అంటుంటే ఇది 'కేంద్ర బడ్జెట్ రాష్ట్ర బడ్జెట్ కాదు' అంటూ తమ అసమర్థతను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర బడ్జెట్ కాకపోతే ఎన్నికలు జరుగుతున్న బీహార్‌కు మాత్రమే ప్రత్యేకంగా ఎన్నో వరాలు ప్రకటించడాన్ని తెలంగాణ ప్రజలు చూడటం లేదనుకుంటున్నారా? ఢిల్లీలో జరుగుతున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పలు ప్రతిపాదనలు చేశారని మీడియా మొత్తం కోడై కూస్తుంది గదా! ఎన్నికల రాజకీయాలు తప్ప ప్రజల సంక్షేమం గురించి పట్టించుకోని బిజెపి నాయకుల అవకాశవాద రాజకీయాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని మరచిపోవద్దు.రీజినల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ, మూసీ పునర్జీవం, కాజీపేటలో రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు కర్మాగారం, నవోదయ, కేంద్రీయ విద్యాలయాల మంజూరు, ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులతోపాటు విభజన చట్టంలో ఇచ్చిన హామీలకు నిధులు కేటాయించాలని, కేంద్రం నుంచి రావాల్సిన పెండింగ్ గ్రాంట్లు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్దుష్టంగా ప్రతిపాదనలు పంపింది. చివరకు తెలంగాణ రాష్ట్ర శాసనసభ చేసిన తీర్మానాలను సైతం కేంద్రం పూర్తిగా పక్కనపెట్టింది. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు జాతీయ హెూదా ప్రస్తావన ఈసారి కూడా బడ్జెట్ లో చోటు చేసుకోలేకపోవడం దురదృష్టకరం. పది కొత్త గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్ల అభివృద్ధి, బాపూఘాట్ వద్ద గాంధీ సరోవర్, గోదావరి-మూసీ నదుల అనుసంధానం, హైదరాబాద్ అభివృద్ధి, నగరంలో సీవరేజీ మాస్టర్ ప్లాన్‌తో పాటు వరంగల్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టుకు నిధులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కోరింది. వేటికి కూడా కేంద్ర ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో స్పందించనే లేదు.చెప్పుకోవడానికి తెలంగాణ నుండి ఇద్దరు కేంద్ర మంత్రులున్నా రాష్ట్రానికి నష్టమే తప్ప లాభం లేదని స్పష్టమైంది. కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఇద్దరూ బడ్జెట్ కసరత్తు జరుగుతున్న సమయంలోనే రాష్ట్రానికి ఏం కావాలి? గతంలో కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చిన పథకాలేమిటి?వాటి కార్యాచరణ తీరుతెన్నులు? రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపిన ప్రతిపాదనలు ఏమిటి? వంటి వాటిపై ఎప్పుడూ దృష్టి సారించిన దాఖలాలు లేవు. వారెన్నడూ రాష్ట్రాభివృద్ధి, రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పట్టించుకున్న దృష్టాంతాలు లేకపోగా, ప్రశాంతంగా జీవిస్తున్న తెలంగాణ ప్రజల్లో విభజన తీసుకురావడానికి కులాలను, మతాలను తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవటం శోచనీయం.బందరు పోర్టు నుంచి హైదరాబాద్ డ్రై పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ రోడ్డును మంజూరు చేయాలని, హైదరాబాద్‌లో సెమీకండక్టర్ మిషన్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. దేశవ్యాప్తంగా మెట్రోరైలు ప్రాజెక్టులకు బడ్జెట్‌లో రూ. 31 వేల కోట్ల కేటాయింపులు జరిగాయి. కానీ అందులో హైదరాబాద్‌లో రెండో దశ మెట్రో రైలు ప్రాజెక్టును చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు కేంద్రాన్ని ఆశ్రయించి నిధులు మంజూరు చేయాలని కోరినా ప్రయోజనం లేకపోయింది.ఐఐటి, ట్రైబల్ యూనివర్శిటీ వంటి ఉన్నత విద్యాసంస్థలు, ఎయిమ్స్ వంటి వాటికి గతంలో నేరుగా బడ్జెట్‌లో కేటాయింపులు జరిపినా ఈ ఏడాది ఎటువంటి కేటాయింపులు జరపలేదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ఐఐటి, ఐఐఎం, ఐఐఐటి, నవోదయ, సైనిక్ స్కూల్స్‌ను పట్టించుకొననేలేదు. బహుశా మొత్తం దేశంలోనే హైదరాబాద్ మినహా చెప్పుకోదగిన మరో విమానాశ్రయం లేని పెద్ద రాష్ట్రం తెలంగాణ మాత్రమే. రాష్ట్రంలో కొత్తగా విమానాశ్రయాలు నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపినా కేంద్ర బడ్జెట్‌లో ఒక్కదానికి కూడా నిధులు కేటాయించలేదు.తెలంగాణకు రావాల్సిన పన్నుల వాటా, కేంద్ర ప్రత్యేక పథకాల గ్రాంట్ల విషయంలో రాష్ట్రానికి ప్రతీసారి అన్యాయమే జరుగుతోందని, ఈ సారైనా న్యాయం చేస్తారని రాష్ట్ర ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. కేంద్ర బడ్జెట్ పై రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రజలు పెట్టుకున్న ఆశలు నీరుగారాయి. ఎన్నికలు జరిగే, ఎన్‌డిఎ పార్టీ రాష్ట్రాలకే నిధులు ఇచ్చారని, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలకు మొండిచేయి చూపడం బడ్జెట్‌లో స్పష్టంగా కనిపిస్తుంది. తాజా బడ్జెట్‌పై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు సూక్ష్మపరిశీలన చేయగా ఏ శాఖ ద్వారా కూడా తెలంగాణ ప్రత్యక్ష ప్రయోజనాలు పొందే పథకాలు, కార్యక్రమాలు కనిపించలేదు. అయినా, 'కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ భాగస్వామి' అంటూ రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు సర్దిచెప్పుకుంటూ రాష్ట్ర ప్రజలను వంచించే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర ప్రజలపట్ల వివక్ష చూపుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని, ఆ ప్రభుత్వంలో కీలక భాగస్వామి బిజెపిని తెలంగాణ ప్రజలు ఎప్పటికీ క్షమించరని గ్రహించాలి. నూతన రాష్ట్రమైన తెలంగాణపై కేంద్రం పక్షపాత వైఖరితో కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ఇప్పుడు మరోసారి తేటతెల్లమైంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ తప్పుడు నివేదికలే తెలంగాణకు శాపంగా మారాయి. పలు పథకాల క్రింద ప్రత్యేకంగా నిధులు సమకూర్చుకోలేని పరిస్థితులు నెలకొంటున్నాయి.రాష్ట్రంలో 1059 గ్రామాలు, ఆవాసాల్లో మిషన్ భగీరథ వ్యవస్థ ఏర్పాటు కాకున్నా మిషన్ భగీరథ వంద శాతం పూర్తయినట్లు తప్పుడు నివేదికలు కేంద్రానికి బిఆర్ఎస్ ప్రభుత్వం సమర్పించడం వల్లే గ్రామీణ తాగునీటి ప్రాజెక్టులకు కేంద్రం నుంచి నిధులు తెచ్చుకునే అవకాశాన్ని రాష్ట్రం కోల్పోతున్నది. కాగా, 60 ఏళ్లు దాటిన రైతులకు నెలవారీ పింఛన్లు అందిస్తామని, ఆరు ఏండ్ల కింద హామీ ఇచ్చిన కేంద్రం ఈ ఏడాది బడ్జెట్‌లో కూడా పింఛన్ల ప్రస్తావన చేయలేదు. ఆదాయపన్ను రాయితీ పరిమితిని పెంచడం హర్షణీయమే అయినప్పటికీ ప్రజల ఆదాయాలు పెరిగే అవకాశాలు లేకపోవడం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సన్నగిల్లుతూ ఉండటం కారణంగా ప్రజలలో కొనుగోలుశక్తి తగ్గిపోతూ ఉండటం, ద్రవ్యోల్బణం కారణంగా ప్రజాజీవనం కల్లోలంలో చిక్కుకుపోవడాన్ని బడ్జెట్ పరిగణనలోకి తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. ఉత్పత్తి రంగం పుంజుకుంటే గాని ఉపాధి అవకాశాలు పెరగవు. ఆ దిశలో మోడీ ప్రభుత్వం గత పదేళ్లుగా తీవ్ర వైఫల్యం చెందుతున్నది. వ్యవసాయ రంగం పట్ల ఈ బడ్జెట్ పూర్తి వివక్ష చూపుతున్నది. సాగునీటి ప్రాజెక్టులకు, రైతుల ఆదాయం పెంపుదలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించనే లేదు. ఎరువుల సబ్సిడీ గతేడాది బడ్జెట్‌తో పోలిస్తే రూ. 3,412 కోట్లు తగ్గించారు. ఇది వ్యవసాయ రంగం, రైతుల మీద తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఆహార సబ్సిడీని తగ్గించింది. ఇది పేదల జీవితాల మీద తీవ్ర ప్రభావం చూపుతుంది. గత ఏడాది బడ్జెట్‌లో వివిధ పథకాల క్రింద కేటాయించిన రూ. 70,000 కోట్లకు పైగా నిధులలో ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టలేదు. ప్రభుత్వ విధానాల కారణంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమై, ఆహారభద్రత ప్రమాదంలోపడే పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇప్పటికైనా తెలంగాణలోని బిజెపి మంత్రులు, ఎంపిలు, ఇతర నేతలు రాయి. ఇష్ట ప్రయోజనాల కోసం కలిసి రావాలి. రాష్ట్రంలోని ప్రాజెక్టులు, పథకాలు కోసం కేంద్రం నుండి అవసరమైన నిధులు తీసుకువచ్చేందుకు తమ పలుకుబడిని ఉపయోగించాలి. తెలంగాణ ప్రజల అవసరాలకోసం తమ గళం విప్పాలి. లేని పక్షంలో తెలంగాణలో రాజకీయంగా తమ ఉనికి ప్రశ్నార్థకం కాగలదని గ్రహించాలి.

# భారత్‌ను అస్థిరపరిచేందుకు బైడెన్ హయాంలో కుట్ర..! ధృవీకరించిన ట్రంప్



ఉగ్రవాద కార్యాకలాపాలు, నకిలీ కరెన్సీ సహా వివిధ మార్గాల్లో భారతదేశాన్ని అస్థిరపర్చడమే తమ విదేశీ విధానంగా పెట్టుకున్న దేశం పాకిస్తాన్. తమ నేలపై ఉగ్రవాదులను తయారుచేసి, వారికి సైనిక శిక్షణనిచ్చి, అధునాతన మారణాయుధాలు అందజేసి భారత్‌లో విధ్వంసాలకు పన్నిన కుట్రలు అన్నీ ఇన్నీ కావు. ఇది యావత్ ప్రపంచానికి తెలిసిన విషయమే. అయితే ఇప్పుడు అగ్రరాజ్యం అమెరికా సైతం పాకిస్తాన్ మార్గాన్ని ఎంచుకున్నట్టు స్పష్టమైంది. భారత్, బంగ్లాదేశ్ సహా మరికొన్ని దేశాలను అస్థిరపరిచేందుకు ఆ దేశం కుట్ర పన్నింది. ఇందుకోసం భారీ మొత్తంలో నిధులను వెచ్చించింది. ఈ రహస్యాన్ని స్వయానా ఆ దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బయటపెట్టారు. తన కంటే ముందు అధ్యక్షుడిగా పనిచేసిన జో బైడెన్ హయాంలో ఈ కుట్ర జరిగిందని వెల్లడించారు. పేద దేశాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలతో పాటు మిత్రదేశాలకు వివిధ రూపాల్లో సహాయం అందించడం కోసం ఉద్దేశించిన "యునైటెడ్ స్టేట్స్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్మెంట్" నిధులను తమ రాజకీయ ఎజెండాను అమలు చేయడం కోసం దుర్వినియోగం చేశారని ట్రంప్ ధ్వజమెత్తారు.

### ట్రంప్ ఏమన్నారంటే?

అమెరికన్ బిలియనీర్ జార్జ్ సోరోస్‌కు యుఎస్ఎఐడి నుంచి 260,000,000.00 డాలర్ల నిధులను అందించారని, ఈ నిధులతో అల్లర్లు, అశాంతి సృష్టించి తద్వారా ప్రభుత్వాలను మార్చడం కోసం వినియోగించారని ట్రంప్ ఆరోపించారు. శ్రీలంక, బంగ్లాదేశ్, ఉక్రెయిన్, సిరియా, ఇరాన్, పాకిస్తాన్, ఇండియా, యూకేతో పాటు అమెరికాలోనూ ప్రభుత్వాలను మార్చడం కోసం వినియోగించారని ఆయన పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఆయన %శ% (ట్విట్టర్) వేదికగా పంచుకున్నారు. అంతకంటే ముందు ఆయన అధికారంలోకి వచ్చిన వెంటనే యుఎస్ఎఐడి బడ్జెట్‌ను ఫ్రీజ్ చేసి స్క్రూటినీ ప్రారంభించారు.

### జార్జ్ సోరోస్ ఎవరు?

హంగేరియన్-అమెరికన్ బిలియనీర్ జార్జ్ సోరోస్ అంతర్జాతీయంగా మీడియా సంస్థలకు, ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్టులకు నిధులను సమకూర్చుతూ ఉంటారు. ఇందుకు ప్రతిఫలంగా తమ ఎజెండాకు తగ్గట్టు కథనాలను తయారుచేసి ప్రచురిస్తుంటారు. వివిధ దేశాల్లో తమకు నచ్చని ప్రభుత్వాలు ఉంటే, వాటిని గద్దె దించడం కోసం ప్రభుత్వ వ్యతిరేక కథనాలు తయారు చేయడం, అక్కడి ప్రతిపక్షాలకు నిధులు సమకూర్చి కృత్రిమ ప్రజాందోళనలు సృష్టించడం ఇందులో భాగమే. భారత ఉపఖండంలో శ్రీలంక, బంగ్లాదేశ్‌లో తలెత్తిన ప్రజాందోళనలు, అనంతరం ప్రభుత్వాల మార్పు ప్రపంచమంతా చూసింది. ఇక భారత్‌లో ప్రధాని నరేంద్ర మోదీకి, భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకంగా కథనాలు రూపొదించడం, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి విమర్శనాస్త్రాలు అందించి ప్రభుత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు దశాబ్దకాలంగా ఎన్నో జరిగాయి. అందులో "ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ " ఒకటి. దీనిపై సమగ్ర కథనం ఈ లింక్‌లో చదవచ్చు. అలాంటి జార్జ్ సోరోస్‌కు బైడెన్ నేతృత్వంలోని గత డెమోక్రటిక్ పార్టీ ప్రభుత్వం ధారాళంగా నిధులు సమకూర్చింది. గత 15 ఏళ్ల కాలంలో యుఎస్ఎఐడి నుంచి 270 మిలియన్ డాలర్ల సొమ్ముకు సోరోస్ నిర్వహించే స్వచ్ఛంద సంస్థలకు చేరిందని తేలింది. ఈ నిధులతో విదేశాల్లో తమకు నచ్చని ప్రభుత్వాలకు వ్యతిరేకంగా మాత్రమే కాదు, స్వదేశంలో రిపబ్లికన్ పార్టీకి వ్యతిరేకంగా కథనాలు తయారు చేయడం కోసం కూడా వినియోగించినట్టు ఆరోపణలున్నాయి.

# బ్యాంకుల్లో మూలుగుతున్న రూ.78 వేల కోట్ల అన్ క్లెయిమ్డ్ మనీ.. ఇంతకీ ఎవరి సొమ్ము..?




దేశంలోని వివిధ బ్యాంకుల వద్ద వేల కోట్ల రూపాయలు నిరుపయోగంగా ఉంది. అంటే ఈ డబ్బుకు హక్కుదారుడు లేదు. దేశంలోని ఎనిమిది రాష్ట్రాల్లో అత్యధికంగా క్లెయిమ్ చేయని డబ్బు నిల్వలు పేరుకుపోయాయి. దీంతో తాజాగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%) ఈ విషయంలో ఒక ప్రచారాన్ని ప్రారంభిస్తోంది, తద్వారా ఖాతాదారులను గుర్తించి, క్లైమ్ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తోంది. భారత ప్రజలకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక బంపర్ ఆఫర్ ఇచ్చింది. ఎవరు తీసుకుని చేయని ఒకవేళ కోట్ల డబ్బును క్లైమ్ చేసుకోమంటూ పిలుపునిచ్చింది. భారత పౌరులు ఈ డబ్బును తిరిగి పొందే అవకాశం ఉంటుంది. అసలు ఏంటి ఈ అన్ క్లెయిమ్డ్ మనీ చాలామంది ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసి ఆది క్లైమ్ చేయకుండానే చనిపోతారు. కుటుంబ సభ్యులకు కూడా ఆ ఫిక్స్‌డ్ డిపాజిట్ల విషయం కొన్నిసార్లు తెలియకుండా ఉంటుంది. ఇక కొంతమంది రకరకాలుగా బ్యాంకుల్లో స్కీముల రూపంలో డబ్బులు కట్టి మధ్యలో వదిలేస్తారు. ఇంకా కొంతమంది బ్యాంక్ అకౌంట్లు క్లోజ్ చేయకుండా అలాగే వదిలేస్తారు. కానీ అందులో ఎంతో కొంత నగదు ఉండి ఉంటుంది. ఉద్యోగాలు చేసేవారైతే కంపెనీ మారినప్పుడల్లా కొత్త బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయాల్సి ఉంటుంది. పాత బ్యాంక్ అకౌంట్ కి ఎంతో కొంత డిపాజిట్ చెల్లించి ఉంటారు. కానీ సరైన పద్ధతిలో బ్యాంక్ అకౌంట్ క్లోజ్ చేయని కారణంగా ఆ డిపాజిట్ అక్కడే ఉండిపోతుంది. ఇంకొంతమంది బ్యాంకులో లాకర్లు తీసుకొని దానికి ఫిక్స్ డిపాజిట్ చేసి అలాగే మర్చిపోతారు. ఇలా చాలా రకాలుగా ప్రజల డబ్బు బ్యాంకుల్లో 78 వేల కోట్ల రూపాయలు ఉండిపోయాయి. తాజాగా ఈ సొమ్మునంత లెక్కకట్టిన రిజర్వ్ బ్యాంక్ ఆ డబ్బుకు సంబంధించిన యజమానుల వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. వివిధ బ్యాంకుల్లో జమ చేసిన ఈ అన్‌క్లెయిమ్ చేయని మొత్తం సంవత్సరం తర్వాత సంవత్సరం పెరుగుతోంది. 2021 ఆర్థిక సంవత్సరంలో ఈ సంఖ్య రూ.39,264 కోట్లు ఉంటే 2022 ఆర్థిక సంవత్సరంలో ఇది రూ.48,262 కోట్లకు పెరిగింది. ప్రస్తుతం ఇది కాస్తా 78 వేల కోట్ల రూపాయలు చేరింది. తన ప్రచారం కింద, బ్యాంకుల్లో గరిష్ట మొత్తంలో డబ్బు జమ అయ్యే ఎనిమిది రాష్ట్రాలపై రిజర్వ్ బ్యాంక్ ఫోకస్ పెట్టింది. కేంద్ర బ్యాంకు వార్షిక నివేదిక ప్రకారం, క్లెయిమ్ చేయని డబ్బులో ఎక్కువ భాగం తెలంగాణ తోపాటు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పంజాబ్, గుజరాత్, మహారాష్ట్ర, బెంగాల్, కర్ణాటక, బీహార్‌లోని బ్యాంకుల్లో ఉంది. ఈ నేపథ్యంలోనే క్లైయిమ్ చేయని డిపాజిట్లకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక మార్గదర్శకాలు జారీ చేసింది.

### ఆ డబ్బును ఎలా క్లెయిమ్ చేయాలి

సింపుల్‌గా కింద ఉన్న ఆర్‌బీఐ వెబ్‌సైట్ లింక్‌ను క్లిక్ చేస్తే మీకు విషయం సగం అర్థమవుతుంది. https:// udgam.rbi. org. in/unclaimed- deposits/#/login. ఈ వెబ్‌సైట్ లో మీ మొబైల్ నెంబర్ ఓటిపి ద్వారా ముందుగా రిజిస్టర్ చేసుకోవాలి. ఆ తర్వాత మీ పూర్తి పేరు, పాన్ నెంబర్ ఇచ్చి మీకు సంబంధించిన డబ్బులేమైనా బ్యాంకుల్లో ఉండిపోయాయని చెక్ చేసుకునే అవకాశం ఉంది. మీ డబ్బులు మాత్రమే కాదు మీ తాతలు, ముత్తాతలు ఎవరైనా ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసి మీకు తెలియకుండా అలాగే బ్యాంకుల్లో మీ డబ్బు ములుగుతుందేమో కూడా చూసుకోవచ్చు. అయితే అప్పట్లో తాతలకు, ముత్తాతలకు పాన్ కార్డు లేదు కదా అనే అనుమానం మీకు రావచ్చు. అందుకే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాన్ కార్డుతో పాటు, ఓటర్ ఐడి కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్ నెంబర్ ఇలా ఏదో ఒక ఆధారం ద్వారా ఆ వ్యక్తి డిపాజిట్లకు సంబంధించిన వివరాలను ఇస్తుంది. అయితే ఇది కేవలం బ్యాంకుల్లో బ్లాక్ అయిన అన్ క్లెయిమ్డ్ మనీ గురించి మాత్రమే వర్తిస్తుంది. ఇలా వెబ్‌సైట్‌ట్లో ఎక్కడైనా మీకు సంబంధించి, లేదా మీ కుటుంబ సభ్యులు సంబంధించి ఏదైనా అన్ క్లెయిమ్డ్ అమౌంట్ కనిపిస్తే అక్కడే కనిపించే ఆప్షన్ ద్వారా ఆ బ్యాంకును సంప్రదించి మీ డబ్బును పొందొచ్చు. ఇప్పుడే పరీక్షించుకోండి.. మీ డబ్బు ఏమైనా ఈ 78 వేల కోట్లలో ఉందేమో..!

# తెలంగాణపై స్పెషల్ స్కెచ్



తెలంగాణలో టీడీపీని విస్తరించాలనే ఆలోచన ఆ పార్టీలో ఎక్కువవుతోంది. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో ఉనికి కోల్పోయిన టీడీపీ.. తాజాగా పార్టీ బలోపేతంపై ఫోకస్ పెట్టింది. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం తర్వాత అధినేత చంద్రబాబు ఈ విషయాన్ని వెల్లడించారు. తెలంగాణపై ప్రత్యేక దృష్టి పెడతానని తెలిపారు. అయితే ఏపీ పాలన వ్యవహారాల్లో బిజీ అయిపోయిన చంద్రబాబు.. ఎన్నికలు జరిగి 8 నెలలు అవుతున్నా తెలంగాణపై ఫోకస్ చేయలేకపోతున్నారు. దీంతో ఆ పనిని తన కుమారుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ కు అప్పగించినట్లు చెబుతున్నారు. తెలంగాణలో కోల్పోయిన వైభవాన్ని తిరిగి పొందేలా చంద్రబాబు తనయుడు లోకేశ్ పకడ్బందీ వ్యూహ రచన చేస్తున్నట్లు సమాచారం. ఇందుకోసం ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్, ఆయన ఒకప్పటి సహచరుడు, షో టైమ్ కన్సల్టెన్సీ వ్యవస్థాపకుడు రాబిన్ శర్మ సహాయం తీసుకుంటున్నట్లు చెబుతున్నారు. ఇటీవలే ప్రశాంత్ కిశోర్ తో భేటీ అయిన లోకేశ్.. తెలంగాణలో పార్టీని ఎలా బలోపేతం చేయాలనే విషయమే ఎక్కువ చర్చించినట్లు చెబుతున్నారు. గతంలో బీఆర్ఎస్ కోసం పనిచేసిన ప్రశాంత్ కిశోర్ కు తెలంగాణ రాజకీయాలపై అవగాహన ఉంది. దీంతో ఆయన సూచనలు అక్కరకు వస్తాయని లోకేశ్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా గత ఎన్నికల్లో ఏపీలో కూటమి విజయానికి ప్రణాళికలు రచించిన రాబిన్ శర్మ సేవలను తెలంగాణలో వాడుకోవాలని భావిస్తున్నారట. ప్రస్తుతం తెలంగాణలో టీడీపీ ఎదిగేందుకు తగిన వాతావరణం ఉందని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. రాష్ట్ర విభజన తర్వాత పార్టీ నుంచి వెళ్లిపోయిన నేతలను తిరిగి తెప్పించి బలోపేతం చేయాలని చూస్తున్నారని సమాచారం. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మధ్య ట్రయాంగల్ ఫైట్ నడుస్తోంది. అయితే బీఆర్ఎస్ ప్రస్తుతానికి బలంగా కనిపిస్తున్నా, ఆ పార్టీ అధినేత కేసీఆర్ జనం మధ్యకు రావడం లేదు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ నేత హరీశ్ రావులే అంతా తామై వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ చురుగ్గా పావులు కదుపుతోంది. అయితే టీడీపీ తెలంగాణ పల్లెల్లో ఇప్పటికీ సానుభూతిపరులు ఉన్నారని, కార్యకర్తలు చెక్కు చెదరలేదని ఆ పార్టీ అంచనా వేస్తోంది. నాయకత్వం లేకపోవడమే మైనస్గా భావిస్తోంది. ఈ నేపథ్యంలో కేసీఆర్ మళ్లీ యాక్టివ్ అయ్యేలోగా ఆ పార్టీ నుంచి పాత టీడీపీ నేతలను రప్పించి తెలంగాణ పుంజుకోవచ్చని చూస్తోంది. దీనిపై మంత్రి లోకేశ్ రంగంలోకి దిగినట్లు చెబుతున్నారు.వాస్తవానికి తెలంగాణలో టీడీపీ బలోపేతంపై చాలా కాలం నుంచి వర్క్ చేస్తున్నారు. ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ నుంచి పలువురు సీనియర్లను తీసుకోవాలని చూశారని చెబుతున్నారు. మాజీ మంత్రి మల్లారెడ్డి, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావుతోపాటు ఇంకొందరు బీఆర్ఎస్ నేతలు టీడీపీ అధిష్ఠానంతో చర్చలు జరిపినట్లు చెబుతున్నారు. అదేవిధంగా బీజేపీతో మిత్రుత్వం కూడా తెలంగాణలో టీడీపీ బలపడేందుకు దోహదపడుతుందని భావిస్తున్నారట. మైనార్టీల్లో టీడీపీకి మంచి బలం ఉంది. ఆ వర్గాన్ని ఆకట్టుకోవడంలో బీజేపీకి కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. దీంతో ఆ వర్గం ఓట్ల కోసం బీజేపీ కూడా తెలంగాణలో టీడీపీ పుంజుకోవాలని ఆశిస్తోందని అంటున్నారు. ఉబయ కుశోలపరిగా రెండు పార్టీల మధ్య ఓ అవగాహనతో బీఆర్ఎస్ ను వీక్ చేసి ఆ ప్లేస్ లోకి టీడీపీని తీసుకురావాలని చూస్తున్నట్లు చర్చలు సాగుతున్నాయి. మరి లోకేశ్ ప్రయత్నాలు ఎంతవరకు ఫలిస్తాయో.. అంతవరకు బీఆర్ఎస్ రానిస్తుందో లేదో చూడాల్సివుంది.



# 2027 లోనే సలార్ 2..?

ప్రభాస్ ప్రశాంత్ నీల్ కాంబోలో వచ్చిన సలార్ మొదటి పార్ట్ కమర్షియల్ గా బాగానే వర్క్ అవుట్ అయ్యింది. ఐతే కె.జి.ఎఫ్ రేంజ్ లో సినిమా రాలేదన్న టాక్ అయితే ఉంది. ప్రభాస్ లాంటి కటౌట్ కి తగిన సినిమానే అయినా సలార్ 1 ని ఎందుకో కె.జి.ఎఫ్ పైన ఉంచలేకపోయారు. ఐతే ప్రశాంత్ నీల్ కూడా ఇదే విషయాన్ని చెబుతూ సలార్ 2 నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని వెల్లడించాడు. సలార్ 2 కచ్చితంగా ఊహించిన దాని కన్నా భారీగా ఉండబోతుంది. / ఐతే ప్రస్తుతం ప్రభాస్ మారుతితో రాజా సాబ్ సినిమా చేస్తున్నాడు. ఆ సినిమాతో పాటు హనుతో ఆల్రెడీ ఫౌజీని మొదలు పెట్టాడు. ఇక లైన్ లో సందీప్ వంగ స్పిరిట్ కూడా ఉంది. ప్రభాస్ తో కల్కి 2 సినిమా ఈ ఇయర్ సెకండ్ హాఫ్ నుంచి చేయాలని నాగ్ అశ్విన్ ప్లాన్ చేస్తున్నాడు. ఎలాగు ప్రశాంత్ నీల్ నెక్స్ట్ ఎన్టీఆర్ తో సినిమా చేస్తున్నాడు కాబట్టి ప్రభాస్ ఈలోగా ఈ ప్రాజెక్ట్ లను పూర్తి చేసే అవకాశం ఉంది. ఈ లెక్కన చూస్తే ప్రశాంత్ నీల్ ప్రభాస్ సినిమా 2026 కూడా కాదు 2027 లోనే సెట్స్ మీదకు వెళ్లేలా ఉంది. ప్రశాంత్ నీల్ కచ్చితంగా తారక్ సినిమా పూర్తి చేశాకనే అది ఉంటుంది. సలార్ 2 విషయంలో తన కమిట్మెంట్ ఐడియాలజీ ఏంటన్నది సలార్ 1 వన్ ఇయర్ పూర్తి చేసుకున్న సందర్భంగా చేసిన ఇంటర్వ్యూలో ప్రశాంత్ నీల్ తెలిపాడు. సో సలార్ 1 కన్నా సలార్ 2 చాలా పెద్దగా ఉండబోతుంది. ఐతే అది ఎలా ఉంటుంది అన్నది మాత్రం ఇప్పుడప్పుడే చెప్పడం కష్టం. డైరెక్టర్ టాలీవుడ్ డెబ్యూ సెట్స్ మీద ఉన్న ప్రభాస్ సినిమాల రిలీజ్ అంచనాలు చూస్తే ఈ ఇయర్ రాజా సాబ్ ఒక్కటే వచ్చే ఛాన్స్ కనబడుతుంది. స్పిరిట్ కన్నా ఫౌజీ ఎక్కువ స్పీడ్ గా షూట్ జరుగుతుంది. సో నెక్స్ట్ ఇయర్ సమ్మర్ ఫౌజీ రిలీజ్ ఉండొచ్చు. ఆ నెక్స్ట్ స్పిరిట్ లేదా కల్కి 2 వస్తుంది. ఇక స్పిరిట్ ని కూడా షూటింగ్ పూర్తి చేసి ఆ తర్వాత ప్రశాంత్ నీల్ తో సలార్ 2 కి డేట్స్ ఇస్తాడు. సో ఈ సినిమాలన్నీ పూర్తి చేసేదాకా రెబల్ స్టార్ ఫ్యాన్స్ ఎదురు చూడక తప్పదు.

# జీక్యూ కవర్ స్టోరీ.. సామ్ ది రూలర్




సమంత రూత్ ప్రభు.. ది స్టన్నర్ .. రెబల్ లేడీ కా బాప్.. ఆ బాడీ లాంగ్వేజ్ లో బాస్ వైబ్స్ చూశాక యూత్ ఇలాంటి కాంప్లిమెంట్లతో విరుచుకుపడుతున్నారు. హాలీవుడ్ బాలీవుడ్ టాలీవుడ్ సరిహద్దులే లేవ్ ఇప్పుడు. అన్ని హద్దులు చెరిగిపోయాక అందుకు తగ్గట్టే ఇప్పుడు స్టార్లు మారాల్సిన సన్నివేశం కనిపిస్తోంది. లైమ్ లైట్ లో నిలబడాలంటే ప్రతిసారీ ఏదో ఒక యూనిక్ లుక్ తో అభిమానుల ముందుకు రావాలి. దానికోసం సాహసోపేతమైన ఫ్యాషన్ సెన్స్ ని , స్టైల్ కంటెంట్ ని అడాప్ట్ చేసుకోవాలి. ఇలాంటి విషయాల్లో టాలీవుడ్ క్వీన్ సమంత ఎప్పుడూ ముందుంటుంది. బాలీవుడ్ క్వీన్ కంగన, అనుష్క శర్మ, సోనమ్ కపూర్ వంటి సీనియర్ ఫ్యాషన్ ఐకన్స్ స్టైలింగ్ అండ్ సెన్స్ పరంగా అసాధారణ ప్రయోగాలు చేసారు. వీళ్ల బాటలోనే సమంత టాలీవుడ్ లో తనకంటూ ఓ యూనిక్ స్టైల్, ఫ్యాషన్ సెన్స్ ఉన్నాయని నిరూపించారు. సౌత్ ఫ్యాషనిస్టాగా ఇప్పటికే నిరూపించిన సమంత ఇప్పుడు కొత్త లుక్ తో హృదయాలను కొల్లగొడుతోంది. ప్రఖ్యాత జీక్యూ ఇండియా మ్యాగజైన్ కవర్ పేజీపై సమంత కొత్త లుక్ ఇప్పుడు యువతరంలో హాట్ టాపిక్ గా మారింది. సమంత బాస్ లేడీ వైబ్స్ ని మించి రెబలియన్ యాటిట్యూడ్ ని ఈ ఫోటోషూట్ ఎలివేట్ చేసింది. హాలీవుడ్ క్వీన్స్ మర్లిన్ మన్రో, ఎలిజబెత్ టేలర్ లోని ప్రయోగాత్మకత ఇప్పుడు సమంతలోకి



ప్రవహించింది అంటే అది ఏమంత అతిశయోక్తి కాదు. తన కెరీర్ ఎంపికలు, ఛాయిస్‌లకు అనుగుణంగా తన రూపురేఖల్ని కూడా మార్చుకునేందుకు సమంత చేస్తున్న ఈ ప్రయత్నం కచ్చితంగా అడ్వాన్స్ డ్ థింకింగ్ అని అంగీకరించాలి. సామ్ ఎంపిక చేసుకున్న యూనిక్ హెయిర్ స్టైల్ యూత్ కి స్ఫూర్తిగా మారుతుంది. చాలా మంది నా పాత్రలతో సంబంధం కలిగి ఉంటారు.. ఎందుకంటే వారు నాలో తమలో ఒక భాగాన్ని చూస్తారు - అంటూ జీక్యూతో ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించింది సమంత. టాలీ వుడ్ డెబ్యూ సామ్ తదుపరి రాజ్ అండ్ డీకే నిర్మిస్తున్న - రక్త్ బ్రహ్మాండ్ - వెబ్ సిరీస్ లో ప్రయోగాత్మక పాత్రతో అభిమానులను అలరించనుంది. సమంత తాజా ఇంట ర్వ్యూల్లో ఇచ్చిన హింట్ ని బట్టి - ఫ్యామిలీమ్యాన్ 2 -లో పాత్రను మించి ఇది ప్రయో గాత్మకంగా ఉంటుందని అర్థమవుతోంది. పాత్రలతో ప్రయోగాలే కాదు వ్యక్తిత్వంతో, ఎంపిక చేసుకునే డిజైనర్ లుక్ తో ప్రయోగాలు చేయగల యూనివర్శల్ స్టార్ సమంత అని ఇప్పుడు అంగీకరించాలి.

## కీర్తి సురేష్..
## చీరలో కూడా హై గ్లామర్ డోస్



సౌత్ ఇండియన్ స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ గత ఏడాది 'బేబీ జాన్' మూవీతో బాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. అయితే ఈ మూవీ ఆశించిన స్థాయిలో మెప్పించలేదు. బిగ్గెస్ట్ డిజాస్టర్ గా మారింది. కానీ ఈ సినిమాలో కీర్తి సురేష్ కాస్తా గ్లామర్ డోస్ పెంచి నటించింది. సాంగ్స్ లో కూడా అల్ట్రా మోడ్రన్ లుక్స్ లో మెస్మరైజ్ చేసింది. దీంతో బాలీవుడ్ మీడియా కీర్తి సురేష్ ని బాగా వైరల్ చేసింది. / సౌత్ లో స్టార్ హీరోలతో జతకట్టిన కీర్తి సురేష్ ఎప్పుడు కూడా గ్లామర్ షో పరంగా లిమిటేషన్స్ లోనే ఉంది. అయితే బాలీవుడ్ లో సక్సెస్ కావాలంటే లుక్స్ మార్చాల్సిందే అని ఫిక్స్ అయినట్లు ఉంది. దీంతో మునుపెన్నడూ లేని సరికొత్త అందంతో కీర్తి సురేష్ ప్రస్తుతం సందడి చేస్తోంది. పెళ్లి తర్వాత ఎక్కువగా ఈ బ్యూటీ చీరలలోనే కనిపిస్తున్న కూడా వాటికి మోడ్రన్ టచ్ చేస్తోంది. అసలు మ్యాటర్ ఇదన్నమాట స్టన్నింగ్ లుక్స్ తో మెస్మరైజ్ చేస్తోంది. ఈ బ్యూటీ హిందీలో 'అక్క' అనే వెబ్ సిరీస్ లో నటించింది. రాధికా ఆప్టే తో పాటు ఈ సిరీస్ లో కీర్తి సురేష్ నటించింది. తాజాగా ఈ వెబ్ సిరీస్ టీజర్ లో రిలీజ్ అయ్యింది. ఈ సందర్భంగా జరిగిన ఈవెంట్ లో కీర్తి సురేష్ పాల్గొంది. వైట్ కలర్ శారీలో, కర్లీ హెయిర్ తో ఉన్న మోడ్రన్ మహారాణిలా ఈ కీర్తి సురేష్ ఈ ఈవెంట్ లో కనిపించింది. 'అక్క' టీజర్ లో ఆమె క్యారెక్టర్ కూడా చాలా పవర్ ఫుల్ గా ఉన్నట్లు కనిపిస్తోంది. కాస్తా గ్రే షేడ్స్ లో సీరియస్ మూడ్ లో కీర్తి సురేష్ టీజర్ లో కనిపించింది. ఫీమేల్ సెంట్రిక్ గా ఈ వెబ్ సిరీస్ ని తెరకెక్కించినట్లు తెలుస్తోంది. నెట్ ఫ్లిక్స్ లో ఈ సిరీస్ రిలీజ్ కానుంది. ఇక 'అక్క' టీజర్ రిలీజ్ సందర్భంగా కీర్తి సురేష్ తీసుకున్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోలలో కీర్తి సురేష్ చాలా అందంగా ఉందనే మాట వినిపిస్తోంది. పెళ్లి తర్వాత ఆమె స్టైల్, లుక్స్, బాడీ లాంగ్వేజ్ లో పూర్తిగా మార్పు వచ్చిందని ఈ లుక్స్ చూసిన నెటిజన్లు అంటున్నారు. చాలా కాన్ఫిడెంట్ గా క్వీన్ లా రాజసం ఉట్టిపడే విధంగా కీర్తి లుక్స్ ఉన్నాయని కామెంట్స్ చేస్తున్నారు. ఇదే లుక్స్ మెయింటేన్ చేస్తే కచ్చి తంగా బాలీవుడ్ లో ఆమె స్పీడ్ పెరగడం ఖాయం అని అందరు అనుకుంటున్నారు.

# 'అల వైకుంఠపురములో' తమిళ సినిమానా? వాట్ ఎ షేమ్ పూజా!





ముంబై బ్యూటీ పూజా హెగ్డే కెరీర్ బిగ్గెస్ట్ హిట్ చిత్రాలలో 'అల వైకుంఠపురములో' ఒకటి. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఈ చిత్రంలో కథానాయకుడిగా నటించగా, సినిమా మొత్తం కథను నడిపించే అత్యంత కీలకమైన 'అల' పాత్రలో నటించింది పూజా. త్రివిక్రమ్ శ్రీనివాస్ పూజా పాత్ర చుట్టూ సినిమాను నడిపించాడు. అంతేకాదు.. ఈ సినిమాతోనే బుట్టబొమ్మగా తెలుగు వారి ప్రేమాభిమానాలను చూరగొంది. ఇప్పటికీ పూజాను 'బుట్ట బొమ్మా' అంటూ ప్రేమగా, అభిమానంగా పిలుస్తారు తెలుగు ప్రజలు. అలాంటి తెలుగు ప్రజలను పూజా తీవ్రంగా అవమానించింది. ఒక జాతీయ మీడియాతో మాట్లాడుతూ.. "అల వైకుంఠపురములో తమిళ సినిమా" అని వ్యాఖ్యానించింది. "అల వైకుంఠపురములో నిజానికి తమిళ సినిమా.. ఇది పాన్-ఇండియా సినిమా కాదు. కానీ ప్రజలు దీనిని హిందీలో చూశారు. కాబట్టి పని బాగుంటే, అది ప్రజలకు చేరుతుంది" అని పూజా హెగ్డే చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. మంచి కంటెంట్, పనితనం ఉన్న సినిమా ప్రజలకు చేరువవుతుందని పాజిటివ్ గా వ్యాఖ్యానించిన పూజా.. మరీ గుడ్డిగా ఒక తెలుగు సినిమాని తమిళ సినిమా అని వ్యాఖ్యానించడాన్ని తెలుగు ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. ముఖ్యంగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఫ్యాన్స్ పూజా వ్యాఖ్యలపై విరుచుకుపడుతున్నారు. బన్నీ సరసన బ్యాక్ టు బ్యాక్ డీజే, అల వైకుంఠపురములో వంటి బ్లాక్ బస్టర్లలో అవకాశం అందుకున్న పూజా ఇలాంటి తప్పుడు వ్యాఖ్యలు చేయడం తగదని సూచిస్తున్నారు. తెలుగు సినిమాకి ఘోర అవమానమిదని కూడా ఆవేదన చెందుతున్నారు. దక్షిణాది నిర్మాతలు, దర్శకులు, హీరోలు తాము నటించిన సినిమా భాష తెలియని హీరోయిన్లను ఎందుకు ప్రోత్సహిస్తారు? అని చాలా మంది ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి వారి కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు అని ఒకరు వ్యాఖ్యానించారు. ఒకవేళ పొరపాటుగా మాట్లాడి ఉండొచ్చని కొందరు అన్నారు. టాలీవుడ్ డెబ్యూ పాన్ ఇండియా మీనింగ్- టాలీవుడ్: 'ముకుంద' చిత్రంతో టాలీవుడ్ పూజాకు కథానాయికగా అవకాశం కల్పించింది. ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ అగ్రహీరోలు అవకాశాలు కల్పించారు. తనకోసం ఎంత చేసినా కానీ పూజా తెలుగు పరిశ్రమను మర్చిపోయిందని కూడా విమర్శిస్తున్నారు. నిజానికి తెలుగు సినిమా పాన్ ఇండియాలో అదరగొడుతోంది. బాలీవుడ్ ప్రముఖులు సైతం ఇప్పుడు తెలుగు సినీపరిశ్రమను కీర్తిస్తున్నారు. మన సినిమాల డబ్బింగులకు ఉత్తరాదిన గొప్ప ఆదరణ దక్కుతోంది. తెలుగు సినిమాల రీమేక్ లలో నటిస్తూ హిందీ హీరోలు కెరీర్ ని నిలబెట్టుకుంటున్నారు. ఇక తమిళ సినీ పరిశ్రమలో ఎందరు దిగ్గజాలు ఉన్నాకానీ ఇప్పటివరకూ 1000 కోట్ల క్లబ్ ని కూడా అందుకోలేకపోయింది. వరుసగా 1000 కోట్ల క్లబ్ చిత్రాలతో సంచలనాలు సృష్టిస్తున్న తెలుగు సినీపరిశ్రమను పూజా ఎలా మర్చిపోయింది? అన్నది ప్రజల ఆవేదన. పొరపాటున కూడా టాలీవుడ్ ని మర్చిపోకూడదు కదా? దేశ ప్రజలంతా వీక్షించే పబ్లిక్ ప్లాట్ ఫామ్ లో పూజా ఇలాంటి వ్యాఖ్యలు చేయొచ్చా? అని ప్రశ్నిస్తున్నారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com